అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 234 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 21 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# కవిత రీ ఎంట్రీ అప్పుడేనా..?

కేసీఆర్ రాజకీయ వారసత్వంతో కవిత రాజకీయాల్లో వచ్చారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా నిజామాబాద్ ఎంపీగా గెలిచి అందరి దృష్టిని ఆకర్షించారు. గెలిచిన తరువాత కూడా కేవలం ఒకే పార్లమెంట్ నియోజకవర్గానికి కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగానూ గుర్తింపు సాధించారు. చాలా సందర్భాల్లోనూ రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేశారు. అందుకే.. ఆమెకు రాష్ట్రవ్యాప్తంగానూ అభిమానులు ఉన్నారు.

కట్ చేస్తే.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్ అయ్యారు. సుమారు 5 నెలలకు పైగా ఆమె జైలులోనే ఉండిపోయారు. దాంతో కవిత ఎప్పుడు జైలు నుంచి విడుదల అవుతారా అని అభిమానులంతా ఎదురుచూశారు. ఇటీవల ఆమె జైలు నుంచి బయటకు వచ్చారు. ఆమె వచ్చి కూడా 20 రోజుల పైనే అవుతోంది. కానీ.. ఇప్పటివరకు ఆమె ప్రజాక్షేత్రంలోకి రాలేదు. కుటుంబసభ్యులతో గడుపుతున్నారు. వచ్చీరాగానే కేసీఆర్‌ను కలుసుకున్న ఆమె.. కొన్ని రోజులపాటు అక్కడే ఉండిపోయారు. అయితే ఇప్పుడు ఆమె అభిమానులంతా కవిత ఎప్పుడు ప్రజల్లోకి వస్తుందా అని చూస్తున్నారు.

అయితే.. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే పండుగ బతుకమ్మ. ఈ ఉత్సవాలు రాష్ట్రంలో మరో పది రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయి. ఏటా కవిత తెలంగాణ జాగృతి పేరిట బతుకమ్మ ఉత్సవాలను జరుపుతుంటారు. కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా.. ఇతర దేశాల్లోనూ ఈ పండుగ వైభవాన్ని చాటుతుంటారు. ఈరోజు బతుకమ్మ ఖ్యాతి ఖండాంతరాలకు చేరిందంటే అది కవిత క్రెడిట్ అనే అందరూ చెబుతూ ఉంటారు.

ఈ పండుగ వచ్చిందంటే ఎమ్మెల్సీ కవిత చేసే హడావుడి అంతా ఇంతా కాదు. వారం రోజులపాటు నిత్యం ఒక్క చోట బతుకమ్మలను స్వయంగా పేరుస్తూ వేడుకలు నిర్వహిస్తారు. నేటి తరానికి మన సంస్కృతిని చాటుతూ పండుగలా జరుపుతారు. అయితే.. పది రోజుల్లో ప్రారంభంక కానున్న బతుకమ్మ ఉత్సవాల్లో ఈసారి కవిత పాల్గొంటారా..? అనే సందిగ్ధం నెలకొంది. జైలు నుంచి వచ్చి ఆమె ఇంతవరకు బయటకు రాలేదు. ఒకవేళ బతుకమ్మ పండుగ వేళ వస్తే కాంగ్రెస్, బీజేపీల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందా..? అనే కోణంలోనూ ఆమె ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏటా ఘనంగా నిర్వహించి.. ఈ ఏడాది పండుగలో పాల్గొనకుంటే ప్రజల్లో నెగెటివ్ థింక్ వస్తుందనే కోణంలోనూ ఆలోచన చేస్తున్నట్లుగా సమాచారం. అయితే ఆమె అనుచరులు మాత్రం కవిత బతుకమ్మ ఉత్సవాలకు హాజరవుతుందంటూ చెప్పుకొస్తున్నారు.



## పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన డిఇఓ



**అక్షరవిజేత,గాంధారి:** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన దేశ భక్తి పాటల పోటీలలో గెలుపొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి రాజు గారు ప్రశంసా పత్రాలు అందజేసినారు. విద్యార్థులు పాడిన దేశభక్తి పాటలు విని ఆనందపరవశులైనారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చక్కని దేశ భక్తి గేయాన్ని ఆలపించిన మేఘన, బ్లెస్సి, నిస్సి, రమ్య, అక్షయ, పూజ, భాగ్యశ్రీ, శృతిక, ప్రియ అశ్విని, త్రిపుర, స్నేహ, స్ఫూర్తి, కవిత, రశిక, వైష్ణవిలకు ప్రశంసా పత్రాలు అందజేసినారు . ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ గౌడ్, పాటల ఇంచార్జ్ బాల్ రెడ్డి, రాజ పండిట్, మల్లేష్, చిరంజీవి మన్సూర్, చక్రధర్, రాధాదేవి, శ్రీదేవి, వనజ, శరణ్య, మనోహర్, జ్ఞానేశ్వర్, లక్ష్మి నర్సయ్య, వాణి, నాగలక్ష్మి, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు సన్ షైన్ విద్యార్థి కి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి.



**అక్షర విజేత, చండూరు :** జిల్లా స్థాయిలో నిర్వహించిన అడోలసెన్స్ ఎడ్యుకేషన్ పోస్టర్ మేళా పోటీలో చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సన్ షైన్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కడారి శరణ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. కాగా అట్టి విద్యార్థినికి జిల్లా జడ్జి రామచంద్రయ్య మెమొంటో మరియు ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. మరియు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న కు, సంబంధిత ఉపాధ్యాయుడు రవి కి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండ్ కోడి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని అన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

### కాలనీలన్నీ జలమయం



**అక్షర విజేత,తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర పరిధిలో శుక్రవారం రాత్రి పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో నగర పరిధిలోని వివిధ ప్రాంతాలు జలమయం అయ్యాయి. బాలా నాగర్, నాంపల్లి, జీడిమెట్ల, హిమాయత్ నగర్, తార్నాక, కోఠి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సరూర్ నగర్, రామంతపూర్, ఎల్బీనగర్, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట, ఉప్పల్, బంజారా హిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో వాహన చోదకులు పలు ఇబ్బందుల పాలయ్యారు.

## కాంగ్రెస్ నాయకుడికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

## పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు



అక్షర విజేత నేలకొండపల్లి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చావా రామయ్య పార్థివ దేహానికి డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. వారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. నేలకొండపల్లి లో మైక్ రామచంద్ర రావు భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు వారితో పాటు నివాళులు అర్పించిన వారిలో మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు శాఖమూరి రమేష్ జర్రిపోతుల అంజనీ కుమార్ జర్రిపోతుల సత్యనారాయణ మహబూబ్ పాషా నవీన్ యాదవ్ షేక్ సోయల్ గడిపల్లి నవీన్ బెల్లం వాసు బొల్లి కొండ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కుక్కల బాధ నుండి ప్రజలను, జంతువులను కాపాడాలి

**-బాధితులను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ప్రభుత్వం వెంటనే కుక్కల బాధ నుండి ప్రజలను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ అన్నారు.శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుక్క కాటుకు గురైన బర్రె దూడలు మేకల వల్ల నష్టపోయిన రైతులు మొగులయ్య, బందప్ప లను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో కుక్కల బెడద వల్ల చాలా మంది ఇబ్బందికి గురవుతున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.అయినా కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని చెప్పడం అన్నారు. గ్రామాల లోపల పశు సంరక్షక ఆసుపత్రి లోపల మందులు లేకపోవడం దురదృష్టకరమని చెప్తూ ప్రభుత్వాన్ని, అధికారులను వెంటనే పశు సంరక్షక ఆసుపత్రి లోపల వైద్యులు మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. దున్నపోతును ఇంటి ముందు పెట్టుకోవడానికి ఎంత బరువుగా ఇబ్బందికరంగా చూస్తారో పాలించడం చేతగాని ప్రభుత్వాన్ని కూడా ప్రజలు అంతే బరువుగా చూస్తారని చెబుతూ మాటకి ముందు పేగులను తీసి మెడల వేసుకుంటా అనే ముఖ్యమంత్రి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించకపోతే ప్రజలు కూడా ముఖ్యమంత్రి పేగులు తీసి మెడలో వేసుకునే పరిస్థితి కూడా వస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం బి ఆర్ ఎస్ నాయకులు సంతోష్, నరసింహులు, సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలి

**-బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మా శారద హాస్పటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు**

**-ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశము అగ్రదేశంగా త్వరలో మారడం ఖాయం**

**-విజన్ ఉన్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

**-బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కే మాధవరెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మా శారద హాస్పటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కే మాధవరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17కు భారతదేశంలో ఒక ప్రత్యేకత ఉందని, సెప్టెంబర్ 17న మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన రోజని, నవాబుల పరిపాలన నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగిన రోజని, అదే రోజు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మించిన రోజు అని అన్నారు. ప్రతి ఒక్కరూ అక్టోబర్ 17ను గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందిస్తామని అన్నారు. స్వచ్ఛభారత్ నిర్వహించి ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీ, జిల్లా, రాష్ట్రాలు, దేశం మంచిగా ఉండే విధంగా చూస్తామని అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం త్వరలో అగ్రదేశంగా మారడం ఖాయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా బిజెపి పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానాన్ని అందజేశారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి రక్తదానాన్ని ఇచ్చిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి,మా శారద హాస్పిటల్ వైద్యులు రాజశేఖర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు యామ్కీ శిరీష,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, సీనియర్ నాయకుడు కెపి రాజు, వివేకానంద రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, అనిల్ యాదవ్, రాష్ట్ర బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ సాయి కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హై -టెక్నాలజీ అందుకోబోతున్న "ఎర్ర బస్సు"

**-ఆర్టీసీ ప్రయాణికులకు**

**శుభవార్త చెప్పిన ఎండి సజ్జనార్.**



అక్షర విజేత ఖమ్మం:- తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో ఇకనుంచి శుభవార్త అనే చెప్పాలి. రోజురోజుకు టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో, మారుతున్న కాలానికి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో టికెట్ కోసం క్యూ ఆర్ కోడ్, ఫోన్ పే, గూగుల్ పే, స్కాన్ సిస్టం, అన్ని రకాల డిజిటల్ లావాదేవీలతో చెల్లింపులు జరపాలని ఆర్టీసీ ఎండీ సజ్జ నార్ ఆదేశాలు జారీ చేశారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ పరమేశ్వర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జి.మహేశ్వరి రెండు కిడ్నీల సమస్యతో చికిత్స పొందుతున్న మహేశ్వరి ఆర్థిక సహాయం కోసం వేచి చూడగా బంట్వారం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ పరమేశ్వర్ శుక్రవారం హైదరాబాద్ లోని బీరంగూడ లోని శ్రీ వేద హాస్పిటల్ కు వెళ్లి ఆమెని పరామర్శించి వంతుగా సాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె కుటుంబానికి వికారాబాద్ జిల్లా ప్రజలు, మండల ప్రజలు వారికి తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు.

## నయాబజార్ కాలేజీలో నోటు పుస్తకాలు కంప్యూటర్లను పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్ యువసేన



అక్షర విజేత ఖమ్మం:- ఈ రోజు ఖమ్మం నయాబజార్ కాలేజీలో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ మరియు వరదల కారణంగా కాలేజీలో పాడైపొయిన కంప్యూటర్లను అందించే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు.

ఈ కార్ర్యమంలో కార్పొరేటర్ వహీదా బేగం, నాళం సతీష్,తమ్మిషెట్టి పరుశురాం,అల్లె సాయి కిరణ్,యాలనాటి కోటేశ్వరరావు,బెల్లంకొండ వాసు,పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్సిసి తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**-వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామాదురై**




అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జడ్పీహెచ్ఎస్ పాఠశాల మొగుళ్లపల్లి, లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ సి సి యూనిట్ ను పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామాదురై సందర్శించి ఎన్సిసి శిక్షణకు కావలసిన మౌలిక సదుపాయాలు మరియు నిర్వహించాల్సినటువంటి రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు, విలువైన సూచనలు చేసి ప్రధానోపాధ్యాయులను మరియు ఎన్సిసి అధికారి రాజయ్యను అభినందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ సిసి విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్సిసి తో విద్యార్థిని విద్యార్థులకు, క్రమశిక్షణ దేశభక్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు, శారీరక మానసిక ఆధ్యాత్మిక , జీవన విలువలతో కూడిన అంశాలను రెండు సంవత్సరాలలో శిక్షణ ఇస్తారు. వీటితోపాటు డ్రిల్లు ఆయుధ వినియోగం, ఆర్మీ జీవితం ఎలా ఉంటుందో, శిక్షణ ఇస్తారు, వీటితోపాటు ఏ సర్టిఫికెట్ యొక్క ఉపయోగాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు పై చదువులకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉపయోగపడుతుందని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ్ పాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఎన్సిసి విద్యార్థులతో కమాండింగ్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ, విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన, అటెండర్ మజార్ బెటాలియన్ అధికారి. ప్రేమ్ శంకర్ సౌరస్య ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కులాన్ని అవమానిస్తే కటకటాలే



అక్షర విజేత గద్వాల్ టౌన్ గద్వాల పోలీస్ స్టేషన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముగ్గురి పై కేసు నమోదు ఒక మతాన్ని కించపరుస్తూ అవమాన పరుస్తూ పోస్టులు పెట్టిన ఒక వ్యక్తి అటువంటి పోస్టులకు అనుమతి ఇచ్చిన ఇద్దరు అడ్మిన్ లపై కేసు నమోదు చేసిన టౌన్ ఎస్ఐ ఇటువంటి పోస్టులు ఎవరు పెట్టినా పెట్టినవారు గ్రూప్ అడ్మిన్లు శిక్షకు గురికాక తప్పదు అది ఏ మతమైనా కానీ వాళ్ళని అవమాన పరుస్తూ మనోవేదనకు గురి చేసే వ్యక్తులను శిక్షించండి మతోన్మాదం తలకెక్కి కొందరు వ్యక్తులు సమాజానికి కీడు చేస్తున్నారు అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాణి**



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాణి అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ పీహెచ్సీ పరిధిలో గల పది అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 15 మంది పోషకాహార లోపం గల పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ స్క్రీనింగ్ ను పీహెచ్ సీ వైద్యురాలు సౌజన్య పర్యవేక్షణలో హనుమాన్ బస్తీ ఎస్వీఎస్ పాఠశాలలో నిర్వహించారు. పిల్లల పేరెంట్స్ తో మాట్లాడి వారికి తగిన కౌన్సిలింగ్, సలహాలు సూచనలు అందజేశారు. వైద్యురాలి సూచనల మేరకు ఇద్దరు పిల్లలను న్యూట్రిషన్ రెహబిలిటేషన్ కేంద్రానికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పుష్పలత,.ప్రసన్న, విష్ణు ప్రియ, ప్రభావతి, పోషణభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రజిత, డీపీఏ శ్యామల ,బ్లాక్ కోఆర్డినేటర్ సుజాత, పిల్లల తల్లిదండ్రులు సంరక్షకులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ ఎం రూబియా పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాంన్ని డీ

**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలం హిందూపూర్ గ్రామ కూడలి వద్ద తెల్లవారుజామున కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ నుండి రాయచూర్ వైపు వెళుతున్న బూడిద ట్యాంకర్ రహదారిపై ఉన్న గాంధీ విగ్రహాన్ని ఢీకొనడంతో విగ్రహం పూర్తిగా ధ్వంసమైనది దీనికిగాను గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు మరియు మక్తల్, మాగనూర్, కృష్ణ ,మండలాల ఆర్యవైశ్య సంఘం పెద్దలు, ట్యాంకర్ యజమానితో చర్చించగా నిద్ర మత్తులో పొరపాటు జరిగిందని డ్రైవరు ఒప్పుకోవడం జరిగింది అని తిరిగి విగ్రహం ప్రతిష్టించడానికి తమ వంతు సహాయంగా విగ్రహం ఇప్పించడానికి వాళ్లు ముందుకు రావడం జరిగింది దీనికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఇంకేదైనా తక్కువ పడితే మా సంఘం నుండి సహకరిస్తామని ఆర్యవైశ్య సంఘం పెద్దలు తెలియజేశారు అలాగే హిందూపూర్ గ్రామ పెద్దలు మరియు ఆర్యవైశ్య సంఘం పెద్దలు అందరూ కూడా కలిసి వీలైనంత త్వరగా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టి ఇస్తామని తెలియజేశారు

# ఆపన్నహస్త మిత్ర బృందం 96వ ఆర్థిక సహాయ కార్యక్రమం



**అక్షర విజేత గజ్వేల్ :** ఆపన్నహస్త మిత్ర బృందం గజ్వేల్ వారి 96వ ఆర్థిక సహాయ కార్యక్రమం సిద్దిపేట పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో జరిగింది.వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా పట్టణం లోని ప్రశాంత్ నగర్ లో జీవిస్తున్న బండ్ల నిషిత్ ఈ మధ్యనే బ్రెయిన్ ట్యూమర్ తో భాద పడుతున్నాడు. ఇతడు ఎంతోమంది విద్యార్థులకు కరాటే విద్యను నేర్పేవాడు,అనుకోకుండా ఈ మధ్యలో జ్వరం వచ్చి ఆసుపత్రికి వెళ్తే బ్రెయిన్ ట్యూమర్ గా నిర్ధారణ అయింది.దీనితో వాళ్ల కుటుంబం ఒక్కసారి దిక్కుతోచనీ స్థితిలో పడ్డారు.తండ్రి ఫోటోగ్రాఫర్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉన్నట్టుండి ఈ వ్యాధి ఉంది అని తెలుసుకొని లక్షల్లో కూడుకున్న వైద్యం,ఏమి చేయాలో అర్థం కాలేదు ఇన్ని రోజులు రూపాయి,రూపాయి దాచున్నదంత వాళ్ళ శక్తి మేరకు వైద్యం చేయించారు. ప్రస్తుతం ఇంకా కోమాలోనే ఉన్నారు.ఎన్ని రోజులు పడుతుందో తెలియదు,కాబట్టి అతన్ని ఇంటికి తీసుకువచ్చి ఉన్న ఆ చిన్నపాటి గదినీ ఒక దవఖానగా మార్చి వైద్యసేవలు అందిస్తున్నారు. తల్లిదండ్రులు సేవ చేయడంతో బయట నుంచి వచ్చే ఆర్థిక పరిస్థితులన్నీ మూసుకున్నాయి,ఏమి చేయాలో అర్థం కాక కుటుంబ సభ్యులంతా వాళ్ళ కొడుకుని బతికించాలని కోరుకుంటున్నారు.ఈ విషయం బృందంలోని ఒక సభ్యుల ద్వారా తెలుసుకొని వారికి తమవంతు



సహాయంగా నగదు 20000 వరకు వారి కుటుంబ సభ్యులకు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం,ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్,కోషాధి కారి కొల్లూరి శ్యామ్,సహాయ కార్యదర్శి కొలిచెలిమే స్వామి సభ్యులు, అనిల్,రాజు,కృష్ణ,శ్రీకాంత్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు

**- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**



**అక్షర విజేత మరిపెడ:-** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు,
ప్రథం ఏడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
అనంతరం డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని, ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని, నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు. మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే, కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు. ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే, కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ – ఆప్తమాలాజిస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్, సరిత శ్రీహరి సింగ్, డాక్టర్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, జన వికాస సంస్థ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర,ఏఎన్ఎంలు ఎస్.కె హుస్సేన్ బీ, మోహినమ్మ, ఆశ కార్యకర్తలు జ్యోతి,రమాదేవి, నీల,అంగన్వాడీ టీచర్స్ విజయ,నవనిత, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను సత్వరమే అమలుచేయాలి

**-ప్రభుత్వానికి డిమాండ్ చేసిన-కావలి వెంకటయ్య**



**అక్షరవిజేత,చారకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలుఅమలు చేయకుండా అడుగడుగున వికలాంగుల సమాజం పై వివక్ష చూపుతున్న రేవంత్ రెడ్డి సర్కారపైరాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య అన్నారు.ఈ సందర్భంగా వెంకటయ్య పత్రిక ప్రకటనలో తెలుపుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే వికలాంగుల పెన్షన్ 6వేలు పెంచడంతోపాటు రాష్ట్రంలో వికలాంగుల పరిరక్షణ చట్టాం2016నుసమర్థవంతంగాఅమలుచేయాలని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్. అసెంబ్లీఎన్నికల్లోవికలాంగు లకు ఇచ్చిన హామీల నాడు పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్న నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బి ఆర్ ఎస్ పార్టీ ప్రస్తుతం వృద్ధులు వితంతువులకు బీడీకార్మికులకు గీతాకార్మికులకు ఇస్తున్న పెన్షన్ డబల్ చేస్తామని ఇక వికలాంగుల పెన్షన్ 6 వేలుపెంచుతామని నాడు హామీ ఇచ్చి పెన్షన్ దారులఓట్లతోఅధికారంలోకి వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం,ఇంతవరకు అమలు చేయడంలేదనిఒకప్రకటనలో కావలి వెంకటయ్య డిమాండ్ చేశారు.

# విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**- జిల్లాలో విద్యా, వైద్యం, పరిశుభ్రత, పరిరక్షణ ప్రత్యేక చర్యలు**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**అక్షర విజేత మరిపెడ:-** శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపెడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీవిభి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# లబ్ధిదారులకు మహా లక్ష్మీ గ్యాస్ పత్రాలను అందజేసిన సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ల పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారితో పాటుగా హాజరైన మల్దకల్ మండల సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అమరవాయి మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి,అమరవాయి ఉపసర్పంచ్ పల్లెం తిమ్మప్ప, అమరవాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమ్ కృష్ణారెడ్డి,శేషంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహేష్ ,రంగస్వామి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# యువకులు మత్తు పదార్థాలకు గంజాయికి బానిస కాకూడదు

-పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తనిఖీలు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ఏరియాలలో గంజాయి మత్తుకు బానిసలుగా మారిన కొంతమంది యువకుల ఇళ్లల్లోకి వెళ్లి పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తనిఖీలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి తాగే వారి ఇండ్లలో సోదాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.యువకులు మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని, బానిస కాకూడదని, గంజాయి విక్రయించిన, సేవించినా సరే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామని అన్నారు. పట్టణంలోని ఎక్కడైనా సరే మత్తు పదార్థాలు విక్రయించిన, సేవించిన వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తుల సమాచారం డయల్ 100 కి అందించి పోలీసులకు సహకరించాలని. ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# బిగ్ టీవీ చానెల్ మరియు శక్తి మదర్ , చైల్డ్ హాస్పిటల్ వారి సౌజన్యం తో మెగా ఉచిత క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత గద్వాల్ టౌన్** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రము బిగ్ టీవీ చానెల్ మరియు శక్తి మదర్ & చైల్డ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత క్యాంప్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది మొదటగా మెగా హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే బిపి , చెకప్ చేయించుకొని ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ.బిగ్ టీవీ చానెల్ వారు నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తూ బిగ్ టివి యాజమాన్యానికి శుభాకాంక్షలు.బిగ్ టీవీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించే విధంగా శక్తి మదర్ చైల్డ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో సహకారంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నారు. చికిత్స అందిస్తూ వీరికి మెరుగైన వైద్యం అందిస్తూ ఎక్కువ సీరియస్ గా ఉన్న రోగాలకు ఆసుపత్రిలో కూడా వైద్యము అందించే విధంగా బిగ్ టీవీ యాజమాన్యం సహకారంతో వారికి వైద్యం అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఇదేవిధంగా బిగ్ టీవీ యాజమాన్యం వారు వార్తలతో పాటు ప్రజలకు సేవా కార్యక్రమాలు భాగంగా ఉచితం వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే విధంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ గ్రామంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు , నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రోజువారి కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి : జడ్పీ సీఈవో కాంతమ్మ



**అక్షర విజేత గద్వాల** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి జడ్పీ సీఈవో కాంతమ్మ హాజరైయ్యా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతిరోజు చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ మరియు చెత్త నుండి ఎరువు తయారీ పనులు నిరంతరాయంగా జరగాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛత హే సేవ కార్ర్యమాలు ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య ,ఎంపీవో వికుమార్ స్పెషల్ ఆఫీసర్లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది

-సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తూనే ఉంటాం..

-కూనంనేని సాంబశివరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే..

-సీపీఐ ఆధ్వర్యంలో గజ్వేల్ లో భారీ ర్యాలీ



**అక్షర విజేత గజ్వేల్ :** పోరాటాల చరిత్ర, త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదని భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,ఆ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన గొడవగా బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని,4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు..

శుక్రవారం రోజున తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు..అనంతరం సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన గజ్వేల్ లోని కోలా అభిరాం గార్డెన్ లో వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15, 1947 న స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు,దేశముఖ్ లు,జమిందార్ లు,జాగిర్ధార్ లను,రజాకార్ల తో తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్ధం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి,మాఖ్దూమ్ మోహినోద్దీను,అనభేరి ప్రభాకర్ రావు తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు పిలుపునిచ్చి ప్రజల చేత బందుకులు పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం బీకర పోరాటం నిర్వహించారన్నారు..దున్నే వాడికి భూమి ఇవ్వాలని 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సీపీఐ పార్టీది అని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో 4500 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు.కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న , కొన్ని పార్టీలు ఈ చరిత్ర ను వక్రీకరిస్తున్నాయని,హిందూ ముస్లిం ల గొడవగా,వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తో భారత దేశంలో హైదరాబాద్ ను విలీనం చేసారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ప్రకాష్ రావు,దయానంద రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్,కిష్టపురం లక్ష్మణ్,అందే అశోక్,జిల్లా నాయకులు స్వర్గం రాజేశం,చింత శ్రీను,నర్సింహారెడ్డి,మల్లారెడ్డి,మూన్వర్ జాన్,పద్మ,రజిని,మమత,కొయ్యడ కొమురయ్య,మంద శ్రీను,రూపేష్, సుధాకర్,ఏఐఎస్ఎఫ్ నాయకులు జేరిపోతుల జనార్దన్,సంగెం మధు, రామగాళ్ల నరేష్,వేల్పుల ప్రసన్నకుమార్,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నుండి పటాన్ చెరు వయా నాగరం బస్సులను నడపండి

-నాగరం గ్రామస్తులు నర్సాపూర్ బస్టాండ్ ముందు రాస్తారోకో

-మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నాగరం ప్రజలు తమ గ్రామానికి బస్సు నడుపాలంటూ రోడ్డునెక్కారు. శుక్రవారం నాడు నర్సాపూర్ బస్టాండ్ ముందు బైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు. తమ గ్రామానికి ఎలాంటి బస్సు సర్వీస్ లేదని గతంలో పటాన్ చెరు నుండి నర్సాపూర్ వరకు తమ గ్రామం నుండి భేల్ డెపోకి చెందిన బస్సులు నడిపేవారని గ్రామస్తులు తెలిపారు. నర్సాపూర్ బస్ డిపో ఏర్పడిన తర్వాత తమ గ్రామానికి బస్సులను నిలిపివేశాని ఆవేదన చెందారు. తమ గ్రామానికి బస్సులు లేక విద్యార్థులు, కూరగాయలు పండించే రైతులు మార్కెట్ వెళ్లాలంటే బస్సుల సౌకర్యం లేదని చెప్పారు. పటాన్ చెరు పరిశ్రమలలో పని చేసే కార్మికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాగరం గ్రామస్తులు బస్సుకోరకు చేసే నిరసనలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్ పాల్గొని తన మద్దతును తెలిపారు. నాగరం ప్రజలు చేస్తున్న నిరసన న్యాయమైనదే నని నాగరం గ్రామానికి బస్సును నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేంద్ర, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ముదిరాజ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భరత్ రామ్ మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి సహకరించండి

- స్పెయిన్ రాయబారిని కోరిన మంత్రి జూపలి



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని స్పెయిన్ రాయబారి హువన్ అంతోనియో మార్సో పుజోల్ ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శుక్రవారం డా.బీఆర్. అంబేడ్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావుని.. హువన్ అంతోనియో మార్సో పుజోల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇరు ప్రాంతాల పర్యాటక రంగాలపై చర్చించారు. సీయం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఘనమైన తెలంగాణ, చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రగా పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు మంత్రి జూపల్లి ఈ సందర్భంగా పుజోల్ కు వివరించారు.ప్రపంచ దేశాల మధ్య సంస్కృతి, సాంప్రదాయల మార్పిడికి పర్యాటకం రంగం వారధిగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. వివిధ దేశాలతో కలిపి థీమ్ ఆధారిత సర్క్యూట్ లపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు స్పెయిన్ సహకారం అందిచాలని పుజోల్ ను కోరారు. ఇరు ప్రాంతాల పర్యాటకులను ఆకట్టుకునేలా పరస్పర సహకారంతో ముందుకువెళ్దామన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించబోయే ఫోర్త్ సిటీతో విదేశీ పర్యాటకులను మరింత ఆకర్శించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.జీవ వైవిధ్యం, ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం వంటివి భారతదేశంలో పర్యాటకాభివృద్ధికి సానుకూలమైన అంశాలని స్పెయిన్ రాయబారి హువన్ అంతోనియో మార్సో పుజోల్ అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. పర్యాటకులకు స్వర్గదామమైన స్పెయిన్ ను సందర్శించాలని మంత్రి జూపల్లిని కోరారు.ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మర్కుక్ మండల అధ్యక్షులుగా గుండా శ్రీనివాస్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా గుండా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మర్కుక్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో మహాసభ సీనియర్ నాయకులు జూలూరి రంగయ్య,సముద్రాల హరినాథ్ చేతుల మీదుగా గుండా శ్రీనివాస్ కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గా మరొక్కసారి అవకాశం కల్పించిన ఆర్యవైశ్య సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ ఆర్యవైశ్య సమాజం బలోపేతం కోసం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్యవైశ్యులు సంఘటితంతోనే మన హక్కులు సాధించుకోవచ్చు అని అందరం ఐకమత్యంతో ఉండాలని ఆ వాసవి కన్యకా పరమేశ్వరి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్, కోశాధికారి బల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడాల అశోక్, ముఖ్య సలహాదారు శ్యాంసుందర్, సహాయ కార్యదర్శి తొడుపునూరి కుమార్, బెల్దే వెంకటేష్, తొడుపునూరి రమేష్,కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం మీద ప్రేమ ఉన్నవాళ్లు బిజెపి పార్టీ లో చేరాలి

-రాడార్ వలన ఎలాంటి నష్టము ఉండదు
-జెమిలి ఎన్నికలతో దేశం సమగ్ర అభివృద్ధి చెందడం ఖాయం
-జీవో 111 వలన అభివృద్ధి జరగడం లేదు
-హైడ్రా వలన నష్టపోయిన పేదలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి
-కందులకు మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తా
-చేవెళ్ల ఎంపీ, పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** దేశం మీద ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరు బిజెపి పార్టీలో చేరాలని చేవెళ్ల ఎంపీ, పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాడార్ వలన ప్రజలకు ఎలాంటి నష్టము వాటిల్లదని, రాడార్ తో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. త్వరలో ఎం ఎం టి ఎస్ ను శంకర్పల్లి వరకు పొడిగిస్తామని, తర్వాత వికారాబాద్ వరకు పొడిగించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.100 కోట్ల రూపాయలతో కోట్ పల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ మరమ్మతు పనులను పూర్తి చేసి రైతులకు మేలు చేస్తామని అన్నారు. చేవెళ్ల ఎంపీ పరిధిలోని రైల్వే బ్రిడ్జి పనులను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ ప్రాంతంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. తాండూర్ ప్రజలు రాళ్ల వ్యాపారం వల్ల దుమ్ము ధూళితో చాలా ఇబ్బందులు పడుతున్నారని, 300 ఎకరాలలో తాండూర్ పట్టణానికి వెలుపల రాళ్ల వ్యాపారం కొనసాగే విధంగా చూస్తానని అన్నారు. చేవెళ్ల ఎంపీ పరిధిలో ఉన్న రోడ్లన్నీ బాగు చేయడానికి వీలైనంత నిధులు తెస్తానని అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ తో కలిసి రోడ్లన్నీ బాగు చేస్తామని అన్నారు. అఖండ భారత్ అనే సిద్ధాంతంతో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుకు వెళ్తున్నారని, మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి 99 సీట్లు రావడంతో విర్రవీగుతున్నారని, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన ఓర్పుతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని చూస్తే ఇతర పార్టీల వారు భయపడుతున్నారని, నరేంద్ర మోడీ ఎవరికి భయపడడని, మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడే భాష మంచిగా లేదని, నాయకులు మాట్లాడే భాషను మార్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని, బిజెపి పార్టీకి దేశ అభివృద్దె ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సి రాములు, వివేకానంద రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కె.పి రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు యాష్కీ శిరీష, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం

-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్

**అక్షర విజేత,చొప్పదండి:** అడ్డధారిలో నామినేట్ పోస్ట్ తెచ్చుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి నీకు మా ఎమ్మెల్యే సత్యమన్నని విమర్శించే స్థాయి కాదు నీది. నీకు దమ్ముంటే ప్రజల ఓటు తో గెలిచి మాట్లాడు.అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఎన్ని అరాచకాలు చేసావో నీకు తెలియదా అని చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి విలేకరుల సమావేశంలో మాట్లాడారు మీ పార్టీ ఎమ్మెల్యేల లాగ లంచాలు తీసుకొని పరిపాలన చేసే వారు కాదు మా మేడిపల్లి సత్యం అన్న నీతి నిజాయితీ తో తనను గెలిపించిన ప్రజల కోసం నిరంతరం కష్టపడి అభివృద్దే ధ్యేయంగా అవినీతి రహిత పాలన చేసేవారు మా ఎమ్మెల్యే మీ కౌసిక్ రెడ్డి రాజకీయం మొదలు పెట్టకముందు మా ఎమ్మెల్యే ఉస్మానియాలో ఉద్యమ నాయకుడు అని గుర్తుంచుకో..ఉస్మానియా లో పీహెచ్డీ చేసిన ఎమ్మెల్యే స్థాయి తో మీ కౌసిక్ రెడ్డి స్థాయిని పోల్చుకోవడమా. మీ కౌసిక్ రెడ్డి ఎలా గెలిచాడో ఒక్కసారి గుర్తు తెచ్చుకో. ముందు మీ కౌసిక్ రెడ్డి రాజకీయ ఓనమాలు నేర్పించు. భూతులు తిట్టడం.రెచ్చకొట్టడం ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను తెలంగాణ లో చేయాలనీ చుస్తే బట్టలు విప్పి బజార్లో నిలబెడతం. అయినా నువ్వు ఇంకా అధికారం లో ఉన్నవనే భ్రమలో ఉన్నట్టున్నావు జాగ్రత్త.ఏనుగు రవీందర్ రెడ్డి ఇంకొకసారి మా ఎమ్మెల్యే గురించి నోరు జారితే బడితే పూజ తప్పదు..రాజకీయ మచ్చ లేని మా మేడిపల్లి సత్యం అన్న తో మీ నాయకులకు పోలికనా. ప్రజల ఓటు తో గెలిచినా వార్డు మెంబెర్ ను కూడా విమర్శించే స్థాయి కాదు నీది మరొక్క సారీ మేడిపల్లి సత్యం అన్న మీద కాంగ్రెస్ నేతల పై అనుచిత వాక్యాలు చేస్తే తగిన గుణపాఠం చెపుతాం



# కేటీఆర్ గాంధీ ఆసుపత్రిపై బురద జల్లి.. నిరుపేదల మనోధార్యాన్ని దెబ్బ తీయొద్దు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** గాంధీ హాస్పిటల్ పై బురద జల్లి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని కేటీఆర్ దెబ్బతీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను 10 సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. గాంధీని నాశనం చేసి కార్పొరేట్ హాస్పటల్ లకు లబ్ది చేకూర్చాలని ఆయన కుట్రలు పన్నుతున్నారన్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్ పై బురద చల్లుతున్నారన్నారని, కేటీఆర్ ఇకనైనా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోవాలని, లేనియెడల ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెప్తారన్నారు.

# నక్కల గండి నీటి పారుదల ప్రాజెక్టులపై మంత్రుల పరిశీలన

-నక్కలగండి ప్రాజెక్టు రెండు సంవత్సరాల పూర్తి చేస్తానన్న మంత్రులు



**అక్షరవిజేత, దేవరకొండ** ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నక్కలగండి ఎస్ ఎల్ బి సి టన్నల్ స్కీం ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రులు
నక్కల గండి నుంచి ప్రతిరోజు 40 వేల క్యూసెక్కుల నీరు తీసుకురావచ్చని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ రివైజ్ పనులకు నేడు క్యాబినెట్ లో 4 వేల 600 కోట్లు రిలీజ్ చేయబోతున్నామని అన్నారు సెప్టెంబర్ 2027 వరకు పనులు పూర్తి చేస్తామని అన్నారు నక్కలగండి ప్రాజెక్ట్ దేశంలోనే అతిపెద్ద స్వరంగం ప్రాజెక్ట్ అని అన్నారు
శ్రీశైలం నుంచి 30 టీఎంసీల నీటిని తీసుకొచ్చే శ్రీశైలం జలాశయం నుంచి 40 కిలోమీటర్ల భూగర్భ సొరంగాన్ని అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ దిగువన నిర్మిస్తున్న డీసీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్ అండ్‌బీ మంత్రి కే వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సందర్శించారు ఉమ్మడి నల్గొండ జిల్లాకు డెడ్ స్టోరేజీ రూ.4600 కోట్లతో చేపట్టిన ఈ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గడువును నిర్దేశించారు సెప్టెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని నీటిపారుదల సీఈ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ జెపి అసోసియేట్‌లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మంత్రులు వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత సేవలు పై విద్యార్థులకు అవగాహన



**గోపాలపురం మండలం అక్షర విజేత,** స్వచ్ఛత సేవలు పై విద్యార్థులకు అవగాహన ఉండాలి. గోపాలపురం మండలం పెద్దాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తడి చెప్తా, పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్, పక్షోత్సవాల్లో రోజువారి షెడ్యూల్లో భాగంగా తడి పొడి చెత్త ప్రమాదకర చెత్తలను గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. చుట్టుపక్కల ప్రాంగణంలో స్థలాల్లో చెత్త లేకుండా స్వచ్ఛందంగా ఉండాలని, చెత్త వలన దోమలు వ్యాప్తి చెందుతామని తద్వారా ప్రజలకు వ్యాధులు వస్తాయని అన్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతి పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహించారని ప్రజలందరూ వ్యక్తిగతంగా బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం పరిశుభ్రతముగా ఉంటుందంటే దానికి కారణం ప్రజలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎస్. ఎం. భు క్యా జ్యోతి, ఆశా వర్కర్ సానమండ్ర పోచమ్మ,, పిల్లి లక్ష్మి సిఆర్పి పోయే నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఉల్లాసంగా మండల స్థాయి క్రీడలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల స్థాయి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల క్రీడలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. క్రీడలలో, ఖోఖ,వాలీబాల్, కబడ్డీ సీనియర్ ,జూనియర్ విభాగములో పోటీలు జరిగినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ క్రీడలు ఎంఈఓ ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. బాలికల విభాగంలో కబడ్డీ పోటీలలో గురుకుల పాఠశాల విద్యార్థునీలపై స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గెలిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. గురుకుల పాఠశాల బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారు. వివిధ భాగాలలో గెలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మి పారాబాయిల్డ్ మిల్లు పై టాస్క్ ఫోర్స్ దాడులు



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలం ఏల్లం పేట గ్రామ శివారులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కిచెందిన శ్రీ లక్ష్మి పారాబాయిల్డ్ మిల్లు పై రాష్ట్ర సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ దాడులు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు 6కోట్ల 49 లక్షల,33 వేల రూపాయల మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించలేదు. మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయనున్నట్లు సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. వారితోపాటు మరిపెడ ఎమ్మార్వో సైదులు ఎస్సై సతీష్ గౌడ్ సిబ్బంది కలిసి దాడుల్లో పాల్గొన్నారు.

# నూతన నేరన్యాయ చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలి -సీపీ కల్మేశ్వర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నూతన నేరన్యాయ చట్టాల మీద ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీపీ కల్మేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారులోని బోర్గం బ్రిడ్జి వద్ద గల భూమారెడ్డి కన్వన్షన్ మిని ఫంక్షన్ హల్ యందు నూతన నేరన్యాయ చట్టాల మీద మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1వ నుండి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి వచ్చిన తరుణంలో పలుకేసుల దర్యాప్తు, విచారణలో పాటిస్తున్న నూతన విధానాల మీద మీడియా మిత్రులకు అవగాహన కల్పించేందుకు భారతీయ న్యాయ సన్నిహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియంలకు సంబంధించిన పలు చట్టాల న్యాయ శాస్త్ర గ్రంధాలలో గల ప్రతీ అంశాల గురించి క్షుణ్ణంగా తెలియజేసారు. ఈ అవగాహణ కార్యక్రమం పూర్తిగా పవర్ పాయింటు ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు గల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డిసిపి (ఎఆర్) శంకర్ నాయక్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, స్పెషల్ బ్రాంచ్, ఎఆర్, ట్రాఫిక్, సి.సి.ఆర్.బి, ఎ.సి.పిలు రాజావెంకట్రెడ్డి, బస్వారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, నాగయ్య, నారాయణ, రవీంధర్ రెడ్డి, సిఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుగులోత్ చంద్రకాంత్ జ్ఞాపకార్థం నోటుబుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణి





**అక్షర విజేత నర్సింహులపేట** ఇటీవల కొద్ది నెలల క్రితం రైల్ ప్రయాణంలో యాదృశ్చికంగా మరణించిన తన కుమారుడు కీర్తిశేషులు. గుగులోత్ చంద్రకాంత్, 28 వ,పుట్టినరోజు సందర్భంగా,మండల ప్రజా పరిషత్ స్కూల్ నర్సింహులపేట,లాలి తండా, యం. పి. పి. ఎస్,. లాలి తండా, అంగన్వాడి సెంటర్లలో తన కుమారుడి జ్ఞాపకార్థం, తండ్రి గుగులోత్ భీముడు (సి. సి. ఐ. కె. పి ) సుమారు 150 మంది విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్, ఎగ్జామ్, ప్యాడ్స్, లంచ్ ప్లేట్స్, స్థానిక ఏ.ఎస్.ఐ. కె. వెంకన్న, హై స్కూల్, హిందీ పండిట్, వి. వెంకట్ రెడ్డి,ఎం.పీ.పీ.ఎస్ ఉపాధ్యాయులు కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి, లాలితండా ఎం. పి. పి. ఎస్. ప్రధానోపాధ్యాయురాలు మరియు తన సహచర ఉద్యోగులైన సత్యనారాయణ,నర్సయ్య, మల్సూర్, సమ్మయ్య,చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేయించారు. అనంతరం భీముడు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి కన్న తల్లిదండ్రులకు, సమాజానికి, చదివినా పాఠ శాలకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిజిహెచ్ లో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రం ఆవిష్కరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ లో ఎస్‌డిపి యంత్రం ఏర్పాటు చేయడంతో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) పద్ధతిని ఉపయోగించి రోగి అవసరాన్ని బట్టి ఒకే దాత నుండి ప్లేట్‌లెట్లను సేకరించడం సులభంగా సాధ్యమవుతుందని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ తెలిపారు. ఈ యంత్రం ఖరీదు సుమారు 40 లక్షల వరకు ఉంటుందని ఒక సారి చేయడానికి ఉపయోగించే పరికరాలు సుమారు 15వేల వరకు అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్లేట్‌లెట్స్ ఒక గంటలో రక్తం నుండి విడుదలవుతాయి. విశేషమేమిటంటే దాత 72 గంటల తర్వాత మళ్లీ ప్లేట్‌లెట్లను దానం చేయవచ్చు. ఈ పద్ధతిని ఉపయోగించే రోగిలో ప్లేట్‌లెట్ల సంఖ్య 50వేల నుండి 60వేల వరకు పెరుగుతుందని ఆమె తెలిపారు. ఆర్.డి.పి టెక్నిక్‌లో, గ్రహీతకు బ్లడ్ బ్యాంక్ నుండి అతని/ఆమె మ్యాచింగ్ గ్రూప్ యొక్క ప్లేట్‌లెట్స్ ఇవ్వబడతాయి. కాని ఎస్‌డిపి ద్వారా ఏదైనా బ్లడ్ గ్రూపు దాత నుండి రక్తం దానం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమ్రాన్ అలీ పాథాలజీ, విభాగాధిపతి చందు, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### -విధులకు గైర్హాజర్ అయిన వైద్యులు, సిబ్బందికి మెమోలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం తనిఖీ చేశారు. వివిధ విభాగాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ల్యాబ్ లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసిన కలెక్టర్, పలు లోపాలను గుర్తించి అసహనం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి, సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజర్ అయిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలని తన వెంట ఉన్న డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఉపయోగించే ఫ్రిడ్జ్ లను వినియోగించకుండా వృధాగా మూలన పడేయడాన్ని గమనించిన కలెక్టర్ పీ.హెచ్.సీ అధికారులను నిలదీశారు. ఒకవేళ ఫ్రిడ్జ్ లు చెడిపోతే తక్షణమే వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని, జిల్లాలోని అన్ని పీ.హెచ్.సీలలో ఫ్రిడ్జ్ లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. పీ.హెచ్.సీల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# మహానగర రూపకల్పనలో ప్రజలూ భాగస్వామ్యం కావాలి

### - ఓఆర్ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ వరకు సర్వే పూర్తి

### -భూసేకరణలో రైతుల సహకారం.. ఫోర్త్ సిటీ అభివృద్ధికి నాంది కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం** ఓ ఆర్ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ వరకు 300ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం సర్వే పూర్తి అయిందని (గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎలైన్ మెంట్) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న కేఎల్ఆర్, రెవెన్యూ, హెచ్ఎం డి ఎ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఫోర్త్ సిటీ రాకతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి కానుందని.. అందువల్ల ప్రజలు, రైతులు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు.

రావిర్యాల - కొంగరకుర్దు - కలెక్టరేట్ వెనుక భాగం మీదుగా మీరా?న్ పేట- బేగరికంచ (19కి.మీ) నుంచి త్రిబుల్ ఆర్ కు దాదాపు 42 కి. మీ మేర 300ఫీట్ల రోడ్డుకు సర్వే కొనసాగిందన్నారు. రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండిఏ సర్వే రిపోర్టు రాగానే ఉన్నతాధికారులు భూ సేకరణ నోటిఫికేషన్ ఇస్తారని కెఎల్ఆర్, తెలిపారు. ఈ మహాయజ్ఞంలో ప్రభుత్వం తోపాటు రైతన్నలు పాలుపంచుకోవాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

ఏ ఒక్కరూ నష్టపోకుండా అందుకు తగిన విధంగా న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కెఎల్ఆర్, భరోసా ఇచ్చారు.

# డిసిసి దక్కేది ఎవరికి...?





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు పదవి ఎవరికి దక్కుతుందోనని చర్చ కాంగ్రెస్ వర్గాలలో వినిపిస్తుంది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా డిసిసి అధ్యక్షల మార్పు జరుగుతుందని చర్చ జరుగుతుంది. జిల్లాలో గత ఐదేళ్లుగా డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మానాల మెహన్ రెడ్డికి రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ వరించడంతో ఈసారి మళ్లీ డిసిసి పదవి ఇవ్వరనే ప్రచారం జిల్లా కాంగ్రెస్ లో జరుగుతుంది. దీంతో డిసిసి పదవికి ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది. ఇప్పిటికే జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి రెడ్డి సామాజిక వర్గంతో పాటు మైనార్టీ వర్గంకు చెందిన వారు పోటీ పడ్డారు. ఎంపి ఎన్నికలలో సైతం జీవన్ రెడ్డికి టిక్కెట్ దక్కిన విషయం తెలిసిందే. తజాగా ఇద్దరు రెడ్డి సామాజిక చైర్మన్లు దక్కగా, ఒక బీసీ, ఒక మైనార్టీ నేతను చైర్మన్ గిరి దక్కయి. దీంతో జిల్లాలో బీసీ సామాజిక వర్గంకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవీ ఇవ్వని ప్రధాన చర్చ జరుగుతుంది.

### బీసీ నుంచి ఎవరికి అవకాశం వచ్చేను...?

జిల్లాలో బీసీలకు సంబంధించిన పార్టీల నేతల వివరాలను కాంగ్రెస్ ఆధిష్టానం వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటి నుంచి పార్టీ విదేయులుగా ఉన్న వారి వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలో బీసీ సామాజిక వర్గంకు చెందిన బాడ్సి శేఖర్ గౌడ్, బాస వేణుగోపాల్ యాదవ్, రామర్తి గోపిల పేర్లు వినిపిస్తున్నాయి. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ అత్యంత సన్నిహితుడిగా ఉన్న బాడ్సి శేఖర్ గౌడ్ కు స్థానం దక్కుతుందనే ప్రచారం ఉన్నప్పటికి ఇద్దరు ఒకే సామాజిక వర్గం కావడంతో పదవీ వరిస్తుందా లేదా అనే మీ మాంసలో ఉంది. బాడ్సి శేఖర్ గౌడ్ పార్టీకి విధేయుడిగా ఉన్నందున రాష్ట్రస్థాయి పోస్టు కోరుతున్నట్లు తెలుస్తుంది. పిసిసి అధ్యక్షులతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉంటూ బాల్కొండ ఎమ్మెల్యే ఎన్నికలలో సునీల్ రెడ్డికి సపోర్టుగా పనిచేశారు. వెనుకబడిన తరగతులకు చెందిన యాదవ సామాజిక వర్గంకు చెందిన వేణు గోపాల్ యాదవ్ పేరు చర్చనీయంశంగా మారింది. అలాగే యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్న రామర్తి గోపి బలమైన మున్నూరుక్నా సామాజిక వర్గంకు చెందిన వారు. జిల్లాలో అత్యధికంగా మున్నూరుకాపు ఓట్లు ఉంటాయి. దీంతో ఈ సామాజిక వర్గంకు జిల్లా, రాష్ట్ర చైర్మన్, జిల్లా నామినేటేడ్ పోస్టులలో అవకాశం లభించలేదు. దీంతో పార్టీ జిల్లాలో కష్టకాలంలో ఉన్నప్పుడు యువజన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారు. అంతేకాకుండా జిల్లాలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ గ్రౌండ్ ను ప్రైవేట్ వ్యక్తులను కట్టు బెట్టడానికి ప్రయత్నించిన సమయంలో యువజన కాంగ్రెస్ హయంలో ఉద్యమం చేసినప్పుడు బీఆర్ఎస్ కేసులు నమోదు చేసింది. దీంతో పాటు జిల్లాలో ఎన్నికల సమయంలో యువజన సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశారు. వారిలో బీసికి డిసిసి పదవి వరిస్తుందో వేచిచూడాలి మరి.

### ఎమ్మెల్యే నిర్ణయం మేరకే...

జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలతో పీసిసి అధ్యక్షులు సమావేశం నిర్వహిస్తారనీ ప్రచారం ఉంది. దీంతో డిసిసి బీసీ కా లేదా ఇతరులకు కేటాయిస్తారనే చర్చ జరుగుతుంది. పిసిసి అధ్యక్షులు తీసుకునే నిర్ణయం మేరకే డిసిసి అధ్యక్ష పదవి ఉంటుందని అభిప్రాయాలు ఉన్నాయి. దసరా వరకు ఎవరికి డిసిసి వస్తుందో పేచి చూడాల్సిందే.

# మాదిగల కు 12శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ మేలుకొలుపు యాత్ర

**-మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొదారి ధీరన్, మట్టె గురుమూర్తి.**

**అక్షర విజేత ఖమ్మం :-** ఈనెల 19న మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కొడారి దీరన్, మట్టె గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని బాలాజీ నగర్ లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేసి నిరంతరం జాతి హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్లను రాష్ట్రాలకు వర్గీకరించుకునే అవకాశం కల్పిస్తూ తీర్పును ఇవ్వడంతో పాతకాలం ఏబిసిడి వర్గీకరణకు దూరంగా జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు సమన్యాయం కలిగేలా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మట్టె గురుమూర్తి మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగ ఉద్యమం సుప్రీంకోర్టు తీర్పుతో విజయతీరాలకు చేరిందని ఎస్సీలలోని మరే కులానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కులగనన చేపట్టి ఎవరి కులాభం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా వచ్చేలాగా వర్గీకరణ విభజన చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ జేఏసీ తలపెట్టిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ ను జిల్లాలను యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లను వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల మేలుకొలుపు యాత్రలో జాతి బిడ్డలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో నాయకులు ఆడెపు ఎల్లయ్య, కోండ్రు ఉపేందర్, భాస్కర్, మనోజ్ కుమార్, వంశీ, ప్రవీణ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాల వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చు

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** క్రీడాల వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని రాజారామ్ స్టేడియంలో నిర్వహించిన బాసర జోనల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పర్యావరణ పరిరక్షణకై అడవులను కాపాడుతు వన్యమృగాలతో స్నేహం చేస్తూ అడవి జీవారసులను కాపాడుతున్న అటవీశాఖ అధికారులను అభినందిస్తున్నానని అన్నారు. విధి నిర్వహణలో నిత్యం ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్న వారికీ క్రీడలు మానసిక ఉల్లాసన్ని కలిగిస్తాయని, క్రీడాల వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందోచ్చాన్నారు. నిజామాబాద్ జిల్లా అంటేనే క్రీడాలకు పెట్టింది పేరని జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించిన నిక్కత్ జరీన్, ఎండల సౌదర్య లాంటి క్రీడాకారులు ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో స్పోర్ట్స్ ట్రాక్స్ నిర్మాణం, ఇండోర్ స్టేడియంల నిర్మాణం, మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఇవే అంశాలపై అసెంబ్లీలో ప్రస్థావించడం జరిగిందని ఇంచార్జ్ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. తన హయంలో తప్పకుండా పాత కలెక్టర్ గ్రౌండ్ లో ట్రాక్, ఇండోర్ స్పోర్ట్స్



నిర్మాణం, రాజారామ్ గ్రౌండ్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీని ఇచ్చారు. క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఉన్నత శిఖరాలకు వెళ్లేలా ప్రయత్నించాలని, ఓడిన వారు కుంగి పోకుండా గెలుపు దిశగా ప్రయత్నం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ శరవణన్, నిజామాబాద్ ఫారెస్ట్ ఆఫీసర్ బోగా నికిత, ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, జగిత్యాల జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, నిర్మల్ జిల్లా అటవీ అధికారి నాగిని బాను, బాసర సర్కిల్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రవీందర్, ఎస్ఎఫ్ఎస్ సుధాకర్ రావు, నిజామాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ భవానీ శంకర్,ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, ఆర్మూర్, బీజేపీ నాయకులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడి జరిగితే సహించేది లేదు అందెల

**-దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి అందెలా శ్రీరాములు యాదవ్**







**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజక వర్గం సరూర్నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నిన్న రాత్రి మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఒక వర్గం తీసినటువంటి ర్యాలీలో కొందరు హిందువుల ఇండ్లపై రాళ్లతో దాడి చేశారు, దాడి చేస్తూ స్థానికంగా నివసిస్తున్నటువంటి హిందువులను చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని అక్కడ హిందువులు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్,ఈరోజు ఉదయం భగత్ సింగ్ నగర్ కి చేరుకొని స్థానిక హిందువులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు,పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నారు, లేని యెడల దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు ఉంటాయని, శాంతిభద్రతులు లోపిస్తే దీనికి పూర్తి బాధ్యత పోలీస్ శాఖ వారే బాధ్యత వహించాలని అని అన్నారు. అనంతరం సరూర్నగర్ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రెస్ మీట్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, చిన్న సురేష్ ముదిరాజ్, కిరణ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద బిడ్డలు చదువుకోవడం ముఖ్యమంత్రికి ఇష్టం లేదా?

**-గురుకులాలపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?**

**-కనీస వసతులు కల్పించలేని స్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్**

**-బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**అక్షర విజేత/మరికల్.** రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల పిల్లలు చదివే గురుకుల పాఠశాలలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష ఉన్నదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పిల్లలకు కనీస వసతులు కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విషాహారం, విష జ్వరాలతో, పాము కాట్లతో విద్యార్థులు బలవుతుంటే కనీసం ప్రభుత్వానికి సోయి లేదన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని మండిపడ్డారు. పేరుకు మాత్రం ప్రజా పాలన కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఊకదంపుడు ప్రసంగాలతో ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప చేసిందేమీలేదన్నారు. తక్షణమే గురుకుల



పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కీర్తిశేషులు సాయిచంద్ మౌర్య జయంతి వేడుకలు

**-కొత్తకోటలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రజిని సాయి చంద్ తో కలిసి పాల్గొన్న**

**-జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**బాసు హనుమంతు నాయుడు**



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ కార్పొరేషన్ చైర్మన్ కీర్తిశేషులు వేద సాయి చందు జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో రజిని సాయి చంద్ తో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని,వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మద్దెల బండ శేఖర్ నాయుడు,మోనిష్ మారాజు,గోవిందు,చిన్న మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

# 22న బాలోత్సవం సన్నాహక సమావేశం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** జన విజ్ఞాన వేదిక మల్లు స్వరాజ్యం ట్రస్ట్, పెన్షనర్స్ సంఘం సంయుక్తంగా చిల్డ్రన్స్ డే సందర్భంగా బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఈ నెల 22న నగరంలోని ఖలీల్వాడిలో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ భవనము నందు నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, ప్రధాన కార్యదర్శి నర్రా రామారావు, కోశాధికారి రామ్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

నిజామాబాద్ పాత మండల పరిధిలోని మండలాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు వివిధ విద్య సంబంధిత అంశాలలో పోటీలు నిర్వహిస్తామని, వారందరితో బాలోత్సవ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ మత్స్యకారులు కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు గోడ ప్రతుల ఆవిష్కరణ



**అక్షరవిజేత,చొప్పదండి:** తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, హైదరాబాదులోని, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో ఈనెల 25న నిర్వహించే, రాష్ట్ర సదస్సు గోడ ప్రతులను, చొప్పదండి మండల కేంద్రంలోని, ముదిరాజ్ సంఘం భవనం ఆవరణలో, తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు శుక్రవారం మండల సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26, 27 తేదీలలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన నిర్వహించే, రాష్ట్ర సదస్సుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి, ముక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్, రాష్ట్ర చైర్మన్లు సాయి కుమార్, జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పద్మ, రంగారెడ్డి శంకర్, సిద్దేశ్వర్ హాజరుకానున్నట్లు గా తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సును విజయవంతం, చేసేందుకు మండలంలోని మత్స్యకారులు, సంఘ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంగం నాయకులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**అక్షర విజేత, ఏర్గట్ల :** మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజిఎస్ రికార్డ్స్ పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# తప్పిన పెను ప్రమాదం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని అంబేద్కర్ కాలనీలో పెను ప్రమాదం తప్పింది. చౌదర్పల్లి బూదమ్మ అనే మహిళ ఇల్లు ఒక్కసారిగా పెచ్చులు వుడి నిద్రపోతున్న పిల్లల పక్కన పడడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వర్షాకాలంలో అంబేద్కర్ కాలనీలో ఉన్న ఇండ్లను పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని, వర్షాకాలం ఉన్నప్పుడు కలెక్టర్ అక్కడ ఉన్న స్థానికులను అపార్ట్మెంట్స్ లో ఉండండి అని సలహాలు ఇచ్చారని, ఆ తర్వాత ఇంటి నిర్మాణాల కోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. కనీసం ఇప్పుడన్నా నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఇంటి నిర్మాణం పనులు చేపట్టాలని అన్నారు. నగరంలోని అంబేద్కర్ కాలనీలో కూలిపోయే దిశలో దాదాపు 35 నుంచి 40 ఇండ్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలు చెపట్టలని లేదంటే అంబేద్కర్ కాలనీలో కూలిపోయే దిశలో ఉన్న ఇండ్ల కోసం ప్రత్యేక పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



# మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం...




**అక్షర విజేత/మరికల్.** మిషన్ భగీరథ నీటి సరఫరా లో ,తేది 21-09-2024 ఉదయం 6:00 గంటల నుండీ 23-09-2024 ఉదయం 6:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది ఎందుకు అనగా మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో మరికల్ ఉరి చివర మిషన్ భగీరథ పైపులైన్ 4 ప్రదేశాలలో లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు. విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.

# పర్యావరణ అనుమతులు పూర్తిచేసి ప్రాజెక్టును పూర్తి చేయాలి

**మంత్రులకు వినతి పత్రాలు అందజేత**

**అక్షరవిజేత,దేవరకొండ** ఫ్లోరైడ్ పీడిత కరువు ప్రాంతమయినా నల్లగొండ జిల్లాకు సాగు,తాగునీరు అందించే ఎస్ఎల్బీసీ మునుగోడు,దేవరకొండ నియోజకవర్గాలకు సాగు,తాగు నీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని పర్యావరణ అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని సిపిఐ నల్గొండ జిల్లా సమితి పక్షాన ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ సందర్శన, సమీక్షా సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి
మల్లు బట్టి విక్రమార్క కి,నీటి పారుదల పౌర సరఫరాల శాఖమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , రోడ్లు భవనాలు సిని ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద వినతి పత్రాన్ని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అందజేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనుద్దీన్, టీ బుచ్చిరెడ్డి,ఎస్ కనకాచారి,డి సుదర్శన్ రెడ్డి,యు వెంకటయ్య,ఎన్ రామస్వామి, వి ఆంజనేయులు,టి విజేందర్ రెడ్డి,నాయకులు పి రంగారెడ్డి, ఎన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పంటల తెగుళ్లను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని షేట్ పల్లి గ్రామంలో వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగుళ్లు సోకుతున్నాయని, వాటి నివారణకు రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి పలు సలహాలు, సూచనలు రైతులకు వివరించారు. గత వర్షాల వల్ల మొక్కజొన్న సరిగా పెరిగాక నష్టపోయామని కొందరు రైతులు జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మోర్ మండల వ్యవ సాయ కార్యాలయంలో రెండు లక్షల రుణమాఫీపై నివేదికను, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి హరీష్ ను జిల్లా వ్యవసాయ శాఖఅధికారి ఏ.వో. హరీష్ ను నివేదికను అడిగి తెలుసుకుని పరిశీలించారు. రుణమాఫీ పై ఎలాంటి పొర పాట్లులేకుండా ప్రభుత్వ నిబంధనలకు ప్రతి ఒక రైతుకు రుణమాఫీ అందేలా కృషి చేయాలన్నారు. మోర్తాడ్ వ్యవసాయ అధికారుల పనితీరు పట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ ప్రశంసించారు. రుణమాఫీ అందని వారికి సైతం అందించేలా, మరింత ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేయాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిక్ మిషన్ వాజిద్ హుస్సేన్ సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి హరీష్, ఏఈఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరవిజేత కథనానికి స్పందన

# జ్వర పీడితులకు సూచనలు చేసిన పి.హెచ్.సి సిబ్బంది

**అక్షర విజేత, ఏర్గట్ల :** అక్షర విజేత కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు, ఆరోగ్య సిబ్బంది శుక్రవారం గ్రామంలో జరపీడితుల సర్వే చేపట్టారు. ఈ నెల 18వ తారీఖున అక్షరవిజేతలో ప్రచురితమైన "జ్వరంతో వణుకుతున్న గ్రామాలు శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను నమోదు చేసుకొని వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. పలువురికి రక్త పరీక్షలు పి. హెచ్.సీ లో చేయించుకోవాల్సిందిగా సూచించారు.



రోగులకు మాత్రలు అందించారు. అలాగే గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆదేశాలతో సిబ్బంది మురికి కాలువలలో దోమల మందు పిచికారి చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపడతామని తెలిపారు. వైరల్ ఫీవర్ బారిన పడకుండా "స్వచ్ఛతాహి వారోత్సవాలు-2024" లో భాగంగా మురికి కాలువలు శానిటైజేషన్, ఇండ్లలో రోజుల తరబడి నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సెక్రటరీ, ఆరోగ్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

# జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి....

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్....**

**- బకాయి వేతన బడ్జెట్ రిలీజ్ పట్ల ఏఐటీయూసీ హర్షం....**

**- మిఠాయిలు పంచుకున్న కార్మికులు....**



అక్షర విజేత/మరికల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు.

శుక్రవారం నాడు జిల్లా ఆసుపత్రిలో కార్మికుల ఐదు నెలల బకాయి వేతన బడ్జెట్ విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో మిఠాయిలు పంచుకున్న కార్మికుల ను ఉద్దేశించి కొండన్న మాట్లాడుతూ.... 5, 6, 7 నెలలకు ఒకసారి వేతనాలు ఇచ్చే సాంప్రదాయానికి స్వస్తి పలికి, ఇస్తున్న అరకొర వేతనాలైనా ప్రతి నెలా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

గత 7 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల ఐదు నుంచి చేస్తున్న ఆందోళనలకు/పోరాటాలకు స్పందించిన ప్రభుత్వం బకాయి వేతన బడ్జెట్ ను రిలీజ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూనే స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్మికుల హక్కుల విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను జరగనీయకుండా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇస్తూనే, ప్రతినెలా చెల్లించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కార్మిక చట్టాలను, హక్కులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా నాయకులు సంతోష్ యూనియన్ నాయకులు కార్మికులు సిబ్బంది ప్రవీణ్ కుమార్, లక్ష్మారెడ్డి, మహేశ్వరి, లక్ష్మయ్య, నరసింహ గౌడ్, లక్ష్మణ్, అనిత, లక్ష్మి, గోవర్ధన్ మహాదేవి దయానంద్ కవిత షఫీ ప్రకాష్ రాజు సంపత్ రవి వెంకట్ రాములు కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పట్నా శాఖ ఆరోగ్య సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ బి పాండురంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం గ్రామ ఆరోగ్య సంఘ అధ్యక్షుడిగా, డాక్టర్ బి పాండురంగయ్య, సెక్రటరీ బి వెంకట నరసింహ, కోశాధికారి అధికారి కే రవి, వీళ్ళని ఏకగ్రీవంగా కూడా జరిగింది మహేశ్వరం పట్టణ శాఖ ఆరోగ్య సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ కే రాజేష్, ఈప్పుటి వరకు సహకారం అందించినందుకు ప్రతేకంగా కృతజ్ఞతలు తెలిపారు, ఈ సహాయం ఏప్పటికి ఇలానే యండాలి అని కోరుకుంటూనన్ను తప్పకుండా ఆయన ద్వారా సమస్యలకు సరియైన పరిస్కరం లభించును అని తెలుపుతున్నాను మీ అందరి సహకారం తో కలిసి మహేశ్వరం లో మంచి ఆరోగ్య సమాజం నిర్మిచుదాం ఏకగ్రీవముగా ఏనుకున్న వారికీ ప్రతేకంగా అభినందనలు తెలిపిన మిత్రుడు డాక్టర్ కె రాజేష్, మహేశ్వరం మండలం గ్రామీణ వైద్యుల సంఘము అధ్యక్షులు

# ఆడబిడ్డ కుటుంబానికి ఆర్ధిక సహాయం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన పొన్న రమణికకు ఆడబిడ్డ జన్మించడంతో, ఆ కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉమ్మడి బాల్కొండ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు జోగు సంగీత-నర్సయ్య దంపతులు 5వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందచేశారు. గతంలో ప్రకటించిన విధంగా ముప్కాల్ మండల కేంద్రంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన అట్టి తల్లిదండ్రులకు 5వేల రూపాయలను అందజేయడం జరుగుతుందని గతంలో ప్రకటించిన మేరకు, ఆడపిల్ల జన్మనిచ్చిన నేపథ్యంలో 5వేల ఆర్థిక సాయంను అందించడం జరిగిందని తెలిపారు. ఆర్థిక సాయం పొందిన లబ్ధిదారులు బాల్కొండ మాజీ జడ్పిటిసి దంపతులకు ఆర్థిక సహాయం పొందిన రమణిక కుటుంబ సభ్యులు ఉమ్మడి బాల్కొండ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దంపతులు జోగు సంగీత-నర్సయ్య దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుఖిత్ బాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లబ్బిదారులు రు.500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రలను పంపిణీ



అక్షర విజేత ధరూర్ ఓబులోనిపల్లి ధరూర్ మండలం జోగులాంబ గద్వాల జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని రైతు వేదిక లో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్, గ్రామ లబ్బిదారులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్ సి వర్గీకరణ విజయోత్సవ సభ ...

**-రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ.**

**-టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్ మాదిగ.**



అక్షర విజేత / మరికల్. రాష్ట కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల చేశారు.మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్ సి వర్గీకరణ విజయోత్సవ సభ : తేది 21/09/2024, సమయం :11:30 నిమిషాలకు ఉదయం

స్థలం: సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో, నిర్వహించడం జరుగుతుంది.కావున మరికల్ మండలం నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభకు ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ గారు పాల్గొందురు.ఈ కార్యక్రమంలో %వీ్రాా% నాయకులు సీమ మాసన్న, సీమ రాఘవేందర్, సీమ బాలకృష్ణ ,గుండు నరసింహ ,వెంకట్ రాములు ,రాజు ,కథలప్ప చంద్రయ్య ,బాలయ్య, సతీష్, కే.రాజు, నాగేషు, రాములు.తదితరులు పాల్గొన్నారు.

# కామెడీ విలన్ ఫిష్ వెంకటేష్ ను పరామర్శించిన ఎల్గూరి పాండు గౌడ్



అక్షర విజేత సూర్యపేట్ ప్రతినిధి పలు సినిమాలలో కామెడీ విలన్ గా పాత్రలు పోషించి ప్రేక్షకులను అలరించిన ఫిష్ వెంకటేశ్ అనారోగ్యంగా ఉండడంతో సూర్యాపేటకు చెందిన దుమారం సినిమా ప్రొడ్యూసర్, విలన్ పాత్ర ధారి ఎల్గూరి పాండు గౌడ్ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో పరామర్శించారు. ఫిష్ వెంకటేష్ కు రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఆసుపత్రిలో ఫిష్ వెంకటేష్ ను కలసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో చిత్రాల్లో నటించి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించిన ఫిష్ వెంకటేష్ అనారోగ్యంతో ఉండడంతో ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపారు. త్వరగా కోలుకొని మళ్లీ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. పలువురు సినీ నటులు సైతం ఫిష్ వెంకటేష్ కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# 50 వసంతాల పి.డి.ఎస్.యు స్వర్ణోత్సవ సభ గోడ పత్రుల ఆవిష్కరణ



అక్షర విజేత, మోర్తాడ్ : విద్యార్థి అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని, శాస్త్రీయ విద్యావిధానం కోసం, నవసమాజం నిర్మాణం కోసం పోరాడాలని పిడిఎస్యుమాజీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ పిలుపును ఇచ్చారు. శుక్రవారం సిరికొండలో పి.డి.ఎస్.యు ధర్పల్లి, భీంగల్ మండలాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభ గోడ పత్రులు, లోగో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిచిన సంస్థ పీ.డీ.ఎస్.యు అని అన్నారు. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ లో జార్జ్ రక్తంతో తడిసిన, బిగిసిన పిడికిలి, పతాకం జె.సి.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్, చాంద్ పాషా, స్నేహలత, రంగవల్లి, రమణయ్య, సాంబయ్య, తదితరుల త్యాగాల చరిత్రతో విద్యార్థి ఉద్యమాన్ని ఉద%శీ%తం చేసిన పీ.డీ.ఎస్.యూ కోట్లాది విద్యార్థులకు మార్గదర్శి అయ్యిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పీ.డీ.ఎస్.యూ అని అన్నారు. ఈ దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించాలని, విద్యార్థి ఉద్యమాలను కొనసాగిస్తు%శీ%దన్నారు. ఈ నెల 30న న రాష్ట్ర స్థాయిలో హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుంది అన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే సభకు విద్యార్థులు, పూర్వ, ప్రస్తుత పీడీఎస్ఈయు నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, సభను విజయవంతం చేయాలి అని కోరారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు, పి.డి.ఎస్.యు జిల్లా మాజీ కార్యదర్శి దామోదర్, సాయరెడ్డి, మండల నాయకులు రమేష్, లింబాద్రి, కిషోర్, బాలకిషన్, పి.డి.ఎస్.యు ఆర్మూర్ డివిజన్ నాయకులు అశిష్, విశ్వాతేజ్, ప్రవీణ్, మురళి, తిరుపతి, కళ్యాణ్, ప్రణీత్ పాల్గొన్నారు.

# సైకిల్ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను అభినందించిన ఎమ్మెల్యే



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయానికి వెళ్తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో విజిబుల్ పోలీసింగ్, సైకిల్ పెట్రోలింగ్ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బందిని చూసి ఆగి సైకిల్ పెట్రోలింగ్ ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమెన్ కానిస్టేబుల్స్ రమాదేవి, అశ్విని, మౌనికను అభినందించాడు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపి కెపివి రాజు, సిఐ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు, కెవి రమేష్ రాజు, బర్ల జగదీష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై హత్యాయత్నం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని సంజీవయ్య కాలనీకు చెందిన అజయ్, అను వ్యక్తిపై కాకుండా అతని తమ్ముడు అరవింద్ పై సంజీవయ్య కాలనీకు చెందిన క్రాంతి, అభిషేక్, నాగార్జున, కార్తిక్ లు పాత కక్షలు మనసులో పెట్టుకొని వాళ్ళని చంపేద్దాం అనే ఉద్దేశంతో గురువారం గణేష్ నిమజ్జనం రోజున దుబ్బ ఏరియాలో గల అక్షర్ధం స్కూల్ ముందు అరవింద్ ను స్క్రూ డ్రైవర్ లతో పైన తెలిపిన నలుగురు వ్యక్తులు పొడిచి చంపడానికి ప్రయత్నించిగా, గాయల పాలు అయినా అరవింద్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ ఉండగా, అతని అన్న అయినా అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా శుక్రవారం ఆ నల్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు ముడవ టౌన్ ఎస్.హెచ్.ఓ మహేష్ ఒక ప్రకనటలో తెలిపారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విద్యార్థికి తీవ్ర గాయం...
# తల్లి దండ్రులకు అందని సమాచారం

**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు**

**-వెలిజర్ల ప్రాథమిక పాఠశాలలో సంఘటన**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఓ చిన్నారి ప్రైవేట్ పార్ట్ పై తీవ్ర గాయం కాగా తల్లిదండ్రులకు సమాచారం అందించకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.... ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి అభ్యసిస్తున్న ఐయస్ తపా పాఠశాలలో ఆడుకుంటున్న మధ్యాహ్న సమయంలో ప్రవేట్ పార్ట్ పై తీవ్రగాయం అయ్యింది. దీంతో విద్యార్థి ఉపాధ్యాయులకు తీవ్రగాయం అయిందని సమాచారం అందించాడు.తల్లిదండ్రులకు సమాచారం అందించకుండా 4 గంటలు కాలయాపన చెసి స్కూల్ పూర్తయ్యే వరకు ఎలాంటి ట్రీట్మెంట్ అందించకుండా పాఠశాలలోనే ఉంచుకున్నారు. అనంతరం స్కూల్ పూర్తయిన తర్వాత విద్యార్థి ఐయస్ ఏడ్చుకుంటూ ఇంటికి వచ్చి జరిగిన సంఘటన తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి ట్రీట్మెంట్ అందించారు. 4 కుట్లు పడ్డాయని... తీవ్రంగా గాయమైన తమకు సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆగ్రహం చేశారు. విద్యాబుద్ధులు నేర్పి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని కోటి ఆశలతో ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే తీవ్ర గాయాలతో ఇంటికి పంపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడ కూలి పని చేసుకోని జీవనం కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేస్తే నేడు మాకు ఈ గోస మిగిలిందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చట్టరితంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు...

# డిజిటల్ రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**




**అక్షర విజేత, మానకొండూరు:** తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిజిటల్ రేషన్ కార్డులను అందించనున్నదని మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి మార్గం సుగమమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరణ చేపడతారని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే అక్టోబర్ మాసాంతంలోగా అర్హుల జాబితాను ప్రకటించి లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల వారికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలవారికి 2 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలు రేషన్ కార్డులు పొందేందుకు అర్హులని అలాగే వార్షిక ఆదాయ పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడి భూమి ఉన్నవారు కూడా రేషన్ కార్డులకు అర్హులేనని ఆయన వివరించారు ఎన్ సి సక్సేనా కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల పంపిణీ చేపడుతుందని ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యభిచార గృహం నిర్వహిస్తున్న దంపతుల పట్టివేత



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పద్మావతి కాలనీ గద్దె రాగడిలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు రామకృష్ణాపూర్ ఎస్ఐకి వచ్చిన నమ్మదగిన సమాచారం రాగా, ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి ఒక ప్రైవేట్ హౌస్ నందు తనిఖీ చేయగా ఆట్టి ఇంటి నందు మహమ్మద్ మొయిన్, శుక్కుల అవంతి అనే దంపతులు, పత్తి సత్తమ్మ అనే మధ్యవర్తి ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు కు చెందిన ఒక మహిళను ఇక్కడికి పిలిపించి వ్యభిచారం నడిపిస్తున్నట్లు కనుగొనడం జరిగినది.ఆ ఇంటిలో ఒక విటుడు, ఒక మహిళ ఇట్టి వ్యభిచార గృహాన్ని నడిపే మహమ్మద్ మోయిన్, సూక్కుల అవంతి లను విచారించగా, మంచిర్యాల శ్రీనివాస్ నగర్ కి చెందిన పత్తి సత్తమ్మ అనే మహిళ ఇట్టి గృహాన్ని నడపడానికి అమ్మాయిలను పంపిస్తూ ఉంటుంది. ఒక్కో విటుడు నుండి 1500 రూపాయలు తీసుకుంటూ అందులో నుండి 500 రూపాయలు ఇట్టి గృహం నిర్వహించే మాకు , 500 రూపాయలు మాకు అమ్మాయిలను పంపించే సత్తమ్మకు, మిగిలిన 500 రూపాయలు బాధితురాలికి ఇస్తాము. సోషల్ మీడియాలో అందమైన అమ్మాయిల ఫోటోలను వారి ఫోన్ నెంబర్లను తెలుసుకొని వారిని ఇక్కడకు పిలిపించి ఇట్టి ప్రైవేట్ హౌస్ లో గత కొన్ని రోజులుగా వ్యభిచార గృహం నడుపుతున్నట్లు అంగీకరించారు.అందులో భాగంగా ఏలూరు కు చెందిన ఒక బాధిత మహిళకు ఎక్కువ మొత్తం లో డబ్బులు ఇప్పిస్తానని మభ్యపెట్టి ఆమెను గద్దెరాగడికి రావలసిందిగా చెప్పగా సత్తమ్మ మాట నమ్మిన బాధిత మహిళా, ఏలూరు నుండి మంచిర్యాల జిల్లా గద్దరాగాడికి వచ్చి ఇతని ప్రైవేటు హౌస్ కు వెళ్లగా మహమ్మద్ మోయిన్ సుక్కుల అవంతి,బాధిత మహిళ ఫోటోను తనకు తెలిసిన మంచిర్యాల ,బెల్లంపల్లి, సిసిసి నస్పూర్, రామకృష్ణాపూర్ ,మందమర్రి, శ్రీరాంపూర్ వారందరికీ వాట్సాప్ ద్వారా పంపించినారు. ఇట్టి మహిళ సమాచారం తెలుసుకున్న మంచిర్యాల, సున్నంబట్టి వాడకు చెందిన ఆకునూరి సంపత్ అనే విటుడు అట్టి ప్రైవేట్ హౌస్ కి సాయింత్రం సమయంలో వచ్చి 1500 రూపాయలు ఇచ్చాడు,అతనితో, బాధిత మహిళల సంభోగం చేస్తే ఎక్కువ డబ్బులు కూడా ఇస్తారని ఆమెకు మాయమాటలు చెప్పి నమ్మించగా తన ఆర్థిక పరిస్థితి కూడా సరిగా లేకపోవడంతో మహమ్మద్ మోయిన్ ,సుక్కుల అవంతి చెప్పిన మాటలను నమ్మి ఆమె ఇట్టి విటుడుతో సంభోగం చేయుటకు అంగీకరించి,వీరందరూ ప్రవేట్ హౌస్ నందు ఉండగా వెంటనే పోలీస్ వారు వీరిని పట్టుకొని వీరి వద్ద నుండి 1500 రూపాయల నగదు , 05 మొబైల్ ఫోన్స్ ,కండోమ్ ప్యాకెట్ బాక్స్ లను సీజ్ చేయడం జరిగింది. ఈ విధంగా అక్రమంగా వ్యభిచారం నడపడమే కాక సమాజంలో యువకులు చెడు వ్యసనాలకు బానిసలువుటకు కారణం అవుతున్నారు కావున వ్యభిచార గృహం నడుపుతున్న మహమ్మద్ మోయిన్, సుక్కుల అవంతి, వీరికి అమ్మాయిలను సరఫరా చేస్తున్న పత్తి సత్తమ్మతో పాటు ఒక విటుడిని అరెస్టు చేసినట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. బాధిత మహిళను సఖి సెంటర్ పంపించడం జరిగింది. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం .శ్రీనివాస్ (ఐపీఎస్) ఐజి ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ (ఐపీఎస్) పర్యవేక్షణలో,అనునిత్యం ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముఠాల మీద పోలీసు వారి నిఘా ఉంచి, వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా సిఐ తెలిపారు. అదేవిధంగా ఇంటిని అద్దెకు ఇచ్చే సందర్భంలో ఎవరికి,ఎందుకోసం అద్దెకిస్తున్నాము వంటి జాగ్రత్త చర్యలు పటించాల్సిందిగా ఇంటి యజమానులను కోరుతున్నట్లు తెలిపారు.

ఇట్టి వ్యభిచార గృహం నడుపుతున్న దంపతులను పట్టుకున్న రామకృష్ణాపూర్ పోలీసులను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించారు.

# చర్చ్ భూమిని కాపాడండి

**-అపార్ట్మెంట్ డ్రైనేజీని కాలనీలో కలపవద్దు.**

**-మరియపురం కాలనీ వాసుల ఆందోళన.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో టి సి ఎస్ ప్రాంతంలోని మరియపురం కాలనీలో మున్సిపాలిటీ పోలీసు, మున్సిపల్ అధికారుల అండదండలతో చర్చి మిగులు భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. టిసిఎస్ ప్రాంతంలో రియల్ భూముల ధరలు పెరగడంతో టీసీఎస్ ప్రాంతం ఆక్రమణలకు గురి అవుతున్నయి. అంతేకాకుండా కమర్షియల్ అపార్ట్మెంట్స్ వారు తమ డ్రైనేజీ పైప్ లైన్ అవుట్ లెట్ ను కాలనీ డ్రైనేజీని లింక్ చేస్తూ తమ కాలనీలను అపరిశుభ్రం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మరియాపురం కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం కట్టినటువంటి చర్చి మిగులు భూమిని కాలనీలో కొంతమంది వ్యక్తులు కబ్జా చేస్తున్నారని దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోయారు.

గతంలో ప్రభుత్వం అతి తక్కువ వెడల్పు కలిగిన డ్రైనేజీ పైపులను వేయడం వల్ల చిన్నపాటి వర్షాలకే డ్రైనేజీలు పొంగి ఇండ్లలోకి డ్రైనేజీ వస్తుందని అది ఇలా ఉండగా 100 నుండి 150 మంది నివాసం ఉండే అపార్ట్మెంట్ల డ్రైనేజీని ఈ చిన్న కాలనీ డ్రైనేజ్ కి లింకు చేయడం వల్ల డ్రైనేజీ రోడ్డుపై పొంగిపోయి అక్కడ నివాసముంటున్న ప్రజలకు రోగాలు బారిన పడే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితులలో డ్రైనేజీ పైపు లింకు చేయడానికి వీలులేదని మున్సిపల్ అధికారులపై మరియపురం కాలని వాసులు మండిపడ్డారు.

# అనుమానిత తెముడ కార్యక్రమం డాక్టర్ చైతన్య

**అక్షర విజేత నర్సింహులపేట** నర్సింహులపేట సెక్టర్ లోని ఉపకేంద్రములో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల కు తెమడ పరీక్ష నిర్వహించడం జరిగినది ఈ క్యాంపులో మండలంలోని. జయపురం కౌసల్యాదేవిపల్లి. పెద్దనాగారం పడమటి గూడెం ముంగిమడుగు గ్రామాలలో రెండు వారాలకు మించి తెమడతో కూడిన దగ్గు రావడం మరియు వరుస జ్వరం వచ్చి పోవడము బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు కలిగినటు వంటి అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి పాచి ముఖాన పొద్దున లేవగానే తెమడను ఒక పాల్కన్ ట్యూబులో 1 m % ఉండే విధంగా చిక్కటి తెముడను సేకరించడము జరిగింది.శుక్రవారం క్యాంపులో 32 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి తెమడ శాంపిల్ తీసుకుని క్యాటరిడ్జ్ బేసిడ్ న్యూక్లిక్ యాసిడ్ ఆమ్లిఫికేషన్ టెస్ట్ కొరకు మహబూబాబాద్ జిల్లా హాస్పటల్ సెంట్రల్ ల్యాబ్ కు పంపడం జరిగినది పరీక్ష లో పాజిటివ్ వచ్చిన వారికి వెంటనేఉచితంగా ఆరు నెలలు మందులు ఇవ్వడంతో పాటు నెలకు పౌష్టికారము నిమిత్తము 500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం తో పాటు వారికి మందులు వాడే సమయములో ఎలాంటి సమస్యలు ఎదురైనా వారికి ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో వైద్యాధికారి డాక్టర్ చైతన్య సమక్షంలో వారికి కలిగిన సమస్యలను నేరుగా పరిశీలించి అలాంటి వాటికి మందులు ఇవ్వడంతో పాటు సలహాలు సూచనలు మందులు వాడే విధానాన్ని వారికి తెలియజేస్తూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షించబడే విధంగా ప్రతినెల కేర్ అండ్ హెల్త్ సపోర్ట్ మీటింగ్ అనేది క్షయ వ్యాధిగ్రస్తులకు కండక్టు చేయడం జరుగుతున్నది ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి మరియు నర్సింహుల పేట రెండు మండలాల లో కలిపి 72మంది మందులు వాడుతున్నారు దీనిలో 42 మంది క్షయ వ్యాధి నుండి పూర్తిగా విముక్తి పొందడం జరిగినది అని డాక్టర్ చైతన్య తెలియ జేశారు





# డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**-హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,జిల్లా వైద్యాధికారి బి వెంకటేశ్వరరావు.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది సేవలు మరువలేమని,వైద్యుల సేవలను కొనియాడారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..శుక్రవారం డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం పరుఖ్ నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయ లక్ష్మి అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీరపల్లి శంకర్,రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ,,,మాతృ శిశు మరణాలను తగ్గించాలని ఏఎన్ఎం లకు,ఆశలకు సూచించారు.డివిజన్ కు సంబంధించిన గర్భవతులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు.చిన్నపిల్లలకు వ్యాధులు రాకుండా నెలవారి వ్యాక్సినేషన్లను తప్పకుండా ఇప్పించాలని ఏఎన్ఎం లకు మరియు ఆశాలకు చెప్పారు.ప్రస్తుతము వర్షాకాలంలో వచ్చే వ్యాధులు డెంగు,మలేరియా,చికెన్ గనియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని చెప్పారు.రంగారెడ్డి జిల్లాలో అన్ని డివిజనల్ కంటే షాద్ నగర్ డివిజన్ టార్గెట్ మరియు అచీవ్మెంట్లో ముందంజలో ఉందని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరు మాట్లాడుతూ,,,జిల్లాలో షాద్ నగర్ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అన్ని టార్గెట్లలో ముందంజలో ఉంది అని జిల్లా వైద్యాధికారి తెలిపినందుకు ఏఎన్ఎం లకు,ఆశలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు,ఆశాలు,వైద్య సిబ్బంది కరోనా విపత్కర పరిస్థితులలో వారి ప్రాణాలకు తెగించి కష్టపడ్డారని కొనియాడారు.వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తున్న వారందరికీ ఈ ప్రభుత్వము అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారులు ఆసుపత్రికి వచ్చిన వారందరినీ ఓపికతో,సహనముతో ఓర్పుతో వారికి పరీక్షలు జరిపించి,చికిత్స ఇవ్వాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏమైనా ఇబ్బందిగా ఉంటే తెలియచేయండి మా తరఫునుండి సహాయం చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణిమ,జిల్లా మాస్మిడ్ ఆఫీసర్ తిరుపతి రావు,జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,హెల్త్ సూపర్వైజర్లు,డీఈవోలు,ఏఎన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు...

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జెడ్పీ సీఈవో వి వి అప్పారావు.**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** చివ్వేంల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంఛార్జి జెడ్పీ సీఈవో వి వి అప్పారావు అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని ఐలపురం గ్రామ పంచాయతీ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని హెల్త్ సబ్ సెంటర్ లో మొక్కలు నాటరు.అనంతరం ఆయన మాట్లాడుతూ..పారిశుధ్యం , పరిశుభ్రత కార్యక్రమం పైన గ్రామప్రజలు తో డెంగ్యూ, మలేరియా సీజనల్ జ్వరాలు రాకుండా ప్రజలు ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి పరిసరాలలో నీళ్ళు నిలువ లేకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని అన్నారు.గ్రామ లలో గోడలపై స్వచ్ఛత హి సేవ నినాదాలు వాల్ పెయిటింగ్ రాయించడం చేయించాలని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామ పంచాయితీ సిబ్బందికి సహకరించాలని, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. హెల్త్ సబ్ సెంటర్ సిబ్బంది ఏఎన్ఎం, ఆశవర్కలతో మెడికల్ క్యాంపు నిర్వహించలని అన్నారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో నారాయణరెడ్డి , మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి , ఎంపీడీఓ సంతోష్ కుమార్ , గ్రామ ప్రత్యేక అధికారి డి ఈ శ్రీనివాస్ , సబీమ్ జిల్లా కన్సల్టెంట్ నరేందర్ రెడ్డి, ఈసీ జ్యోతి టీ ఎ రమాదేవి,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి.

**-జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం 22, 750 రూపాయలు తక్షణమే అమలు పరచాలి.**

**-సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ,**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కమిటీ తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌకులో ప్లాకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి పాల్గొని ప్రసంగిస్తూ సెప్టెంబర్ 18 నుండి ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వనపర్తి లో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఆరోగ్య మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం 22, 750 రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య మిత్రల కు జీతభత్యాలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలని ,కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు .రాబోయే పిఆర్సి లో కనీస వేతనం 35వేలతో పాటు టీఏ,డీఏ సౌకర్యం కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుండి పీహెచ్సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులకు తిరిగి పి.హెచ్.సి లో నియమించాలి. ఆరోగ్యశ్రీ కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య శ్రీ ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ, కృష్ణ, రమాదేవి, అంజనమ్మ మధు తదిత ర ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారులి

# స్వచ్ఛత హి సేవ పై వ్యాసరచన పోటీలు

**విద్యార్థులకు బహుమతులు అందజేసిన మండల అభివృద్ధి అధికారి,నోడల్ అధికారి.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కేశంపేట,వేముల నర్వ కొత్తపేట,సంతాపూర్,కొనాయి పల్లి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై స్వచ్ఛత హి సేవ అనే భావన పై పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించారు.అనంతరం కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి,నోడల్ అధికారి మరియు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం కేశంపేట మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ సెల్ఫీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పంచాయతీ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# రక్తదానం అంటే ప్రాణదానం.

**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ డాక్టర్ చంద్ర మోహన్.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రం లోని దర్గా వద్ద పట్టణ యువకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం లో పాల్గొని స్వచ్ఛందంగా రకదానం చేసిన రక్తదాతలకు అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ డాక్టర్ జయచంద్ర మోహన్ ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డాక్టర్ చంద్ర మోహన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో యువతి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మీ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రక్తహీనతతో బాధపడుతున్న తల సేమియా బాధితులకు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలకు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు వనపర్తి జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా జిల్లా పాలక మండలి సభ్యులు హైమద్ బిన్ అమీర్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేందర్ కుమార్ మత పెద్దలు చాంద్ బాషా కౌన్సిలర్ ఖాజా మైనుద్దీన్ ఖలీద్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తరగతులు నిర్వహించని డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి**




**అక్షర విజేత,కరీంనగర్:** శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో తరగతులు బోధించడం లేదని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థుల వద్ద నుంచి ప్రవేశాలు మాత్రమే తీసుకొని తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు విద్యాబోధన చేయకుండా కేవలం కళాశాలల అడ్మిషన్లకే పరిమితమై ఉండడం సిగ్గుచేటని అన్నారు. యూనివర్సిటీ అధికారులు కళాశాలల పట్ల నిత్యం పర్యవేక్షణ చేయకపోవడం వలన యజమాన్యాలు ఇష్టమైన తీరుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు విద్యా బోధన చేయకుండా వారు ఉన్నత శిఖరాలు ఏవిధంగా చేరుకోగలరని ప్రశ్నించారు. తరగతులు నిర్వహించని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని బోధన సిబ్బంది అర్హతలపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, గణేష్, నగర అధ్యక్ష, కార్యదర్శులు అభిలాష్, ఉమామహేశ్వర్, నాయకులు అభిలాష్, నీపుణ్ రాజ్, నాగేష్, లక్ష్మణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పోషణలోప రహిత జిల్లా గా నిర్మించుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి రాజమణి...**



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఆరోగ్య శాఖ వారి సమన్వయం తో జిల్లా లో PHC స్థాయి నుండి 0-6 సంవత్సరాల పిల్లల పోషణ లోపం గుర్తించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని రాజమణి అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. లలిత దేవి మాట్లాడుతూ జిల్లా లో ప్రతీ వారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాము అని , రక్తహీనత శిభిరాలను నిర్వహించి గర్భిణీ, బాలింతలు మరియు కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహిస్తామని, జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు..ఈ కార్యక్రమం లో సి డి పి వో లు సూపర్వైజర్స్ పోషణ అభినయ టీమ్ పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దగా వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన గాంచిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా శుక్రవారం ముఖ్యమంత్రి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డిని నియనిస్తూ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సెక్రటరీ ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.



# తస్మాత్ జాగ్రత్త.. తనిఖీలు షురూ

-అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు, శుక్రవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు.

ఈ నెల 23 నుండి 28 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటా మని, అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె లలితా దేవి మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ మేనేజర్ డి నగేష్, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, కౌన్సిలర్ మాధవి, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చేడు వ్యాసనాలకు బానిస కావద్దని అన్న నక్క నవీన్



**అక్షరవిజేత,గాంధారి:** విద్యార్థులు చదువుకునే వయసులో అనేక సమస్యలతో సతమతమవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటారని సమస్యలు వచ్చిన వెంటనే తల్లిదండ్రులు లేదా గురువులకు చెప్పి పరిష్కరించుకోవాలని ఆ సమస్యలను ఒక పేపర్ పై రాసుకోవాలని ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ నక్క నవీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన "మానసిక ఆందోళనలు తక్షణ పరిష్కారం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం అధ్యక్షత వహించగా నక్క నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మానసిక ఆందోళనలు సహజంగా వస్తుంటాయని అలాంటప్పుడు మానసికంగా ఇబ్బందులు పడకుండా శారీరకంగా వ్యాయామం చేయడం, స్నేహితులతో సమస్యలను పంచుకోవడం చేయాలని సూచించారు. తప్పుడు పనులకు, చెడు అలవాట్లకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. కుటుంబంలో వచ్చిన సమస్యలతో కొందరు క్షణికా వేశాలతో జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ధైర్యంగా ఉంటూ అలాంటి పరిస్థితిలు రాకుండా తల్లి తండ్రులలో మనో ధైర్యం నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ కోఆర్డినేటర్ లోక శ్రీధర్, కళాశాల అధ్యాపకులు పాక రాజగోపాల్, ఎన్.లక్ష్మణ్, జెట్టి విజయ్ కుమార్, రమేష్, వెంకట స్వామి, సరిత, స్వప్న, రాజకుమార్, అంజలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది గణేష్, ఉదయ్ రాములు నక్క నవీన్ ను శాలువతో సత్కరించి మెమోంటోను బహుకరించారు.

# బీసీల ధర్నా మండల కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి
## తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**అక్షర విజేత, శేరిలింగంపల్లి** రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు ఈరోజు కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగాశేరి లింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి గారు చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకప్రా మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరడం జరిగింది రాజకీయ సామాజిక న్యాయం ముఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను మేమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుంది బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50% బీసీలకు కేటాయించాలని మేము 56% ఉన్నా మాకు 50% నిధులు ఖర్చు చేయడం లేదు ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50% రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,

ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహా యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహా యాదవ్, నెహ్రూ నగర్, ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల

అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎం ఆర్ ఓ కి మెమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
## తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



**అక్షర విజేత మోమిన్ పేట్ ప్రతినిధి** మోమిన్ పెట్: మహిళా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాలక్ష్మి పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళలకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ద్వారా 500 రూపాయలకు గ్యాస్ లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా మహిళలకు 500 రూపాయలకే సబ్సిడీ పత్రాలను ఆయన చేతులమీదుగాని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన 6 గ్యారంటీలు తప్పకుండా అమలు చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. యువత తెలంగాణలో ఉన్న ఆడపడుచు అందరికీ ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ బిజెపి పాలనలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉండి గ్యాస్ సిలిండర్ మహిళలకు ?1000 ఇచ్చి మహిళలకు ఎనలేని భారం మోపిందని చేశారు. మహిళలకు చేయూత అందించిన ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు మహిళ డాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంఘాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఇప్పటికే పావలా వడ్డీ రుణాలు పున ప్రారంభించారు. ఇకపై వడ్డీ లేని మహిళలకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా 500 కే అందిస్తున్నామని త్వరలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉండి మహిళలకు సిలిండర్ వెయ్యి రూపాయలు చేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో యువతీ యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో ప్రైవేటు కంపెనీలు అందుబాటులోకి వస్తున్నాయని వాటిలో యువతి యువకులకు ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ 10 సంవత్సరాలు తెలంగాణలో పరిపాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే తప్ప ఎవరికి కూడా ఉద్యోగాలు కల్పించలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి వాటి నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబానికి 2500 త్వరలోనే అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నె శంకర్ మాజీ మర్పల్లి మార్కెట్ చైర్మన్ నరోత్తం రెడ్డి ఎంపీడీవో లక్ష్మి ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి సుభాష్ గౌడ్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళ లు తదితరు పాల్గొన్నారు.

# పెద్దమ్మగడ్డ దళితులకు మద్దతుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఎటువంటి అనుమతులు లేకుండా పెద్దమ్మగడ్డ దళితులు సమాదులను కూల్చి వేసిన అధికారులు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య. ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాశ్యత వలన మ్యుటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదు. ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారు. ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్మూలన చేసేలాసి పి ,రాష్ట్ర ముఖ్యమంత్రి కి విషయం తెలియజేస్థానని అన్నారు.



# ఎస్సెల్బీసీ ప్రాజెక్ట్ కు
# నెల వారీ నిధులు విడుదల చేస్తాం

## – ప్రాజెక్ట్ లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం. –రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** నల్లగొండ జిల్లాలోని ఎస్సెల్బీసీ ప్రాజెక్టుకు ఇంకా నుండి నెల వారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు సాగునీరు అందించనున్న మన్నే వారిపల్లి వద్ద ఉన్న ఎస్సెల్బీసీ సొరంగం ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్సెల్బీసీ టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెల 14 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయనే ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతి నెల క్రమం తప్పకుండా 14 కోట్ల రూపాయల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అంతేకాక డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను సైతం పూర్తి చేస్తామని, భువనగిరి, నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపడతామని వెల్లడించారు. నల్లగొండ జిల్లా లోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే బ్రాహ్మణ వెల్లెంల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, బునాధిగాని కాలువ లను పూర్తి చేస్తామని చెప్పారు. అంతేకాక ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తామన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను నిధులను మంజూరు చేసి వాటి పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సెల్బీసీ కి సంబంధించిన మిషన్ రిపేర్ కు అమెరికా కు వెళ్లి బేరింగ్ తెచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, అంతేకాక 42 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేశామని ఆయన అన్నారు. ఎస్సెల్బీసీ టన్నెల్ పనులను చేస్తూనే టన్నెల్ పనులకు సంబంధం లేకుండా సాగునీరు వచ్చే లిఫ్ట్ ఇరిగేషన్ లకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఫారెస్ట్ క్లియరెన్స్ లను పూర్తి చేయాలని, అలాగే నాగార్జునసాగర్ ప్రాజక్ట్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పూర్తి చేయాలని, హై లెవెల్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలను రూపొందించి పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. నక్కలగండి, ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్ లో ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే మంజూరు చేస్తామని, అలాగే ఎస్సెల్బీసీ కి ప్రతినెలా అయ్యే బిల్లులను ఆర్థిక శాఖ నుండి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు. ఎస్సెల్బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద గ్రావిటీ కెనాల్ అని, నాలుగు లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు వ్యయం 4000 కోట్లకు పెరిగిందని అన్నారు. తాము చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో మిగిలిన 30, 40 శాతం ప్రాజెక్టులు అన్నింటి తో పాటు గత ప్రభుత్వం చేపట్టిన వాటిని సైతం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.



రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సెల్బీసీ టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం 4400 కోట్ల పెంచి శు క్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్సెల్బీసీ ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. ఎస్సెల్బీసీ తో పాటు, డిండి ప్రాజెక్టును సైతం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న అటవీశాఖ అనుమతులు తీసుకువచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి ని కోరారు. రెండు వైపులా యుద్ధ ప్రాతిపదికన సొరంగం తవ్వకం పనులు చేపట్టాలని, డిండి ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా తమ ప్రభుత్వం తీసుకుంటుందని, తగిన స్థాయిలో నిధులు ఇచ్చి పూర్తి చేస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ , బునాదిగాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువల ద్వారా 365 రోజులు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నందున వీటికి వెంటనే ఆమోదం





ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి ని ఆయన కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల న్నీ వేగవంతం చేసేందుకు ప్రత్యేకించి ఎస్సెల్బీసీ వద్ద సమీక్షను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని నియోజకవర్గాల లోని ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సెల్బీసీ హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమత్తులు ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో మరమ్మత్తు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లెంల కింద భూసేకరణ కు సంబంధించి 37 కోట్ల రూపాయలు విడుదల చేసి, రెండు నెలల్లో చెరువులన్నీ నింపుతామని, దీని ద్వారా కట్టంగూరు, నార్కెట్పల్లి మండలాల్లో సుమారు 70000 ఎకరాలు చెరువుల ద్వారా సాగవుతాయని తెలిపారు. ఏఎంఆర్పీ శాశ్వత పరిష్కారం కాదని గతంలోనే తాను గుర్తించానని, అందుకే ఎస్సెల్బీసీ మాత్రమే శాశ్వత పరిష్కారంగా భావించి 2004 మేనిఫెస్టో లో చేర్పించడం జరిగిందని, శ్రీశైలం నీరు డెడ్ స్టోరేజ్ కు వెళ్లినప్పటికీ ఎస్సెల్బీసీ ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని, ఎస్సెల్బీసీ ని త్వరితగతిన పూర్తి చేసేందుకు నేలకు 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని ఆయన ఉప ముఖ్యమంత్రిని కోరారు. అలాగే నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ప్రతి నెల ఎస్సెల్బీసీ పై సమీక్షించాలని కోరారు.

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిల్లాయిపల్లి కాలువ, బునాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ డిండి ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర స్థాయిలో ఫారెస్ట్ క్లియరెన్స్ లకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి సూచించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పెండింగ్ లో పడ్డాయని ఆయన ఆరోపించారు. దేవరకొండ నియోజకవర్గంలో కొత్తగా మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు నీరు అందించేందుకు మోటార్లను నియంత్రించాలని అప్పుడే చెరువులను నింపుకోవచ్చని అన్నారు.

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద ఆర్ అండ్ ఆర్ లో భాగంగా మన్నేవారిపల్లె కింద ఇండ్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములు, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలలో గతంలో మైనర్లు గా ఉన్నవారు ప్రస్తుతం మేజర్లు గా అయినందున వారికి కూడా నష్టపరిహారం, ఉపాధి జాబితాలో చేర్చాలని, పెల్లి పాకుల కాల్వ కింద రీ సర్వే చేయించి అర్హత ఉన్న వారందరికీ ఆర్ అండ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఈదుల గండి పై సైతం రీసర్వే చేయించి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సింగరాజుపల్లి రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నక్కలగండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని ,డిండి కింద 400 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని వారికి పునరావాసం కల్పించాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అంతకు ముందు చీఫ్ ఇంజనీర్ వి. అజయ్ కుమార్ నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మాదావత్ సంతోష్, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, ఎస్సెల్బీసీ నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఎస్సెల్బీసీ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com